జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.




సంపుటి 15 సంచిక 329 విశాఖపట్నం | గురువారం 27 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00


### తెలుగు రాష్ట్రాలలో 15వేల మంది బాలికలు, 57 వేలమంది

# మహిళలు మిస్సింగ్

## వెల్లడించిన కేంద్రం



న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాలలో గత మూడేళ్లలో మొత్తం 15వేలమంది బాలికలు, 57వేలమంది మహిళలను మిస్సింగ్ అయ్యారు.. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గణాంకాలను విడుదల చేసింది.. ఆంధ్రప్రదేశ్ లో 2019 నుండి 2021 వరకు 7028 మంది బాలికలు, 22,278 మహిళలు మిస్సింగ్ అయినట్లు పేర్కొంది. అలాగే, తెలంగాణలో 8066 మంది బాలికలు, 34,495 మంది మహిళలు మిస్సింగ్ అయినట్లు వెల్లడించింది..

**కేంద్ర హోం శాఖ విడుదల చేసిన గణాంకాలు**

18 ఏళ్ల లోపు బాలికలు, 18 ఏళ్లు దాటిన మహిళల మిస్సింగ్ కేసులకు సంబంధించి వివరాలు

2019 నుండి 2021 వరకు మూడు ఏళ్లలో ఏపీ లో మొత్తం 7928 బాలికలు, 22278 మహిళలు మిస్సింగ్

2019లో ఏపీ నుండి 2186 బాలికలు 6252 మహిళల మిస్సింగ్ కేసులు

2020 లో ఏపీ నుండి 2374 బాలికలు 7057 మంది మహిళల మిస్సింగ్ కేసులు

2021 లో ఏపీ నుండి 3358 బాలికలు 8969 మంది మహిళల మిస్సింగ్ కేసులు

**ఇక తెలంగాణలో 2019 నుండి 2021 వరకు మూడు ఏళ్లలో మొత్తం 8066 మంది బాలికలు, 34495 మహిళలు మిస్సింగ్**

2019 లో తెలంగాణ నుండి 2849 మంది బాలికలు 10744 మహిళల మిస్సింగ్ కేసులు నమోదు

2020 లో తెలంగాణ లో 2232 మంది బాలికలు 10917 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు

2021 లో తెలంగాణ లో 2994 మంది బాలికలు 12834 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు

### వాయుగుండంగా మారనున్న

# అల్పపీడనం..

## తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్..





అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ఇప్పట్లో ఆగేలా లేవు. కుండపోతగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు అన్నీ ఉప్పొంగాయి. పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉత్తర కోస్తాంధ్ర– దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. ఈరోజు వాయుగుండంగా మారే ఛాన్స్ ఉంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.అయితే, తెలంగాణను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఐదారు రోజులుగా వర్షాలు దంచి కొడుతున్నాయ్.. పొంగిన వాగులు, తెగిన రహదారులతో రాకపోకలు స్తంభించాయ్.. వాతావరణ శాఖ.. ఇప్పుడు ఏకంగా.. రెడ్, ఆరెంజ్, ఎల్లో.. మొత్తం మూడు రకాల అలర్ట్‌లు జారీ చేసింది. దాంతో.. ఇవాళ ఏడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాల నేపథ్యంలో నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం.రెడ్ అలర్ట్ జిల్లాలు.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, ఆరెంజ్ అలర్ట్ జిల్లాలు.. నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉన్నాయి. ఎల్లో అలర్ట్ లో 15 జిల్లాలు.. నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, కుమ్రంభీమ్, మంచిర్యాల, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ ఉన్నాయి.ఏపీలో భారీ వర్షాలతో వాగులు పొంగుతూ.. రోడ్లు జలమయం అవుతున్నాయి. ఇక గోదావరి, కృష్ణ నదులు పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్నాయి. చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాంధ్ర జిల్లాలైన విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వాతావరణశాఖ తెలిపింది. దక్షిణ కోస్తాంధ్రలోని తూర్పుగోదావరి, కాకినాడ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పలనాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనూ చాలా చోట్ల విస్తారంగా వానలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. రాయలసీమ జిల్లాల్లోనూ చాలా చోట్ల తేలికపాటి నుంచి విస్తారంగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది.ఏపీలో మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్న వాతావరణ శాఖ.. పల్నాడు, ఎన్టీఆర్, కర్నూలు, నంద్యాల, ప.గో., అల్లూరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణవిభాగం సూచించింది.

## ప్రకాశం బ్యారేజ్‌కి పోటెత్తుతున్న వరద ఉధృతి



ఎన్టీఆర్ జిల్లా : కృష్ణ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఎన్టీఆర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు కృష్ణానదికి వరద నీరు పోటెత్తుతోంది. ప్రస్తుతం కృష్ణానదికి 80వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుండడంతో అధికారులు బ్యారేజీ 70 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి సముద్రంలోకి 80వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజీ సామర్థ్యం మూడు టీఎంసీలు నిండిన నేపథ్యంలో 12 అడుగుల నీటి నిల్వను ఉంచుతూ మిగిలిన నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.గంట గంటకు పెరుగుతున్న వరద ఉధృతి బుధవారం మధ్యాహ్నం 12గంటల సమయానికి 80వేల క్యూసెక్కులకు చేరుకుంది. సాయంత్రానికి ఈ ఉధృతి లక్ష క్యూసెక్కులు దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వరద నీటి ప్రవాహం దిగువకు విడుదల చేసిన క్రమంలో నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ గస్తీని ముమ్మరం చేశారు.

## అవిశ్వాస తీర్మానానికి అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా




న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11వ తేదీన ముగియనున్న విషయం తెలిసిందే. ఇక ఇవాళ లోక్‌సభలో విపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేవలం 13 రోజులు(వర్కింగ్ డేస్) మాత్రమే ఉన్నాయి. అయితే పద్ధతి ప్రకారం అవిశ్వాస తీర్మానంపై చర్చను షెడ్యూల్ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ 10 రోజులు సమయాన్ని తీసుకునే వీలుంది. బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గగోయ్.. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. సుమారు 50 మంది ఎంపీలు ఆ నోటీసులపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. లోక్‌సభ, రాజ్యసభల్లోనూ మణిపూర్ అంశంపై రభస కొనసాగింది. రెండు సభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత సమావేశమైన లోక్‌సభలో.. స్పీకర్ ఓం బిర్లా .. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. అవిశ్వాస తీర్మానాన్ని గగోయ్ సభలో ప్రవేశపెట్టారు. దానికి స్పీకర్ స్పందిస్తూ త్వరలో చర్చ తేదీ, సమయాన్ని వెల్లడించనున్నట్లు చెప్పారు.మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమే అని కేంద్రం అంటోంది, కానీ చర్చను తీసుకురావడం లేదని కాంగ్రెస్ ఎంపీ కే సురేశ్ తెలిపారు. ప్రధాని మోదీ సభకు రావడం లేదని, ఆయన తన చాంబర్‌లో కూర్చుంటున్నారని, కేవలం మీడియాతో మాత్రమే మాట్లాడుతున్నారని ఎంపీ సురేశ్ ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తమ వద్ద కావాల్సిన సంఖ్యా బలం ఉందన్నారు.

# భద్రాచలం వద్ద పోటెత్తుతున్న గోదావరి..

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



భద్రాచలం: పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతున్నది. భద్రాచలం వద్ద గోదావరి వరద ముంచెత్తుతున్నది. వరద ఉధృతి అంతకంతకు పెరుగుతుండడంతో భద్రాచలం వద్ద అధికారులు తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు 44.4 అడుగులకు నీటిమట్టం చేరింది. మరో రామాలయంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరుతున్నది. ఆలయం సత్రంలోకి వరద నీరు చేరింది. ప్రస్తుతం వర్షాలు కొనసాగుతున్నందున ఇంకా గోదావరిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. గోదావరిలో 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద జారీ చేస్తారు. వరదల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అధికారులను అప్రమత్తం చేశారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.

రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

# ఎడతెరిపి లేనివర్షాలకు పెడన పట్టణ ప్రజల అప్రమత్తంగా ఉండండి

## పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్



పెడన జూలై 26: ప్రజాపాలన :గత వారం రోజులుగా పెడన పట్టణ పరిసర ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మునిసిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కటకం నాగ కుమారి ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, పట్టణ శివారులోని కాలనీలలో నివసించే ప్రజలు లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని సూచించారు. పట్టణ శివారులో ఉన్న వైయస్సార్ కాలనీ, నందం మొగ్గయ్య కాలనీ, మెట్ల జోగానంద రావు కాలనీ, మెట్ల పూర్ణచంద్రరావు కాలనీ, ఎన్టీఆర్ కాలనీలలో నివసించే ప్రజలకు వర్షం నీటి వల్ల ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణం తమకు సంప్రదించాలని కోరారు. ఏపీ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ గారి ఆదేశాల మేరకు పట్టణ శివారులోని కాలనీలలో చేరుతున్న వర్షం నీటిని బయట తరలించేందుకు వాటర్ ఇంజిన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చైర్ పర్సన్ తెలిపారు. మట్టి గోడలతో నిర్మించిన ఇళ్ళు వర్షాలకు నాని కూలిపోయె అవకాశాలు ఉంటాయని అలాంటి వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు. వర్షం నీటి వలన పట్టణ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన తనతోపాటు స్థానికంగా ఉన్న మునిసిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు, గృహ సారథులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు బాబులాల్, కోమట్ల అనిల్, వైసీపీ పట్టణ అధ్యక్షులు బందారు మల్లికార్జున రావు, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, వైసిపి నాయకులు రౌతుల ప్రసాద్, వీణమ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తున్న చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ



అన్నమయ్య జిల్లా :ఓబుల వారిపల్లి మండలానికి చెందిన విష్ణు అనే యువకుడు సోమవారం విద్యుత్ ఘాతానికి గురై ఏలూరు సీఎంసి ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని తోటి స్వచ్ఛంద సేవకుల ద్వారా సమాచారం తెలిసిన వెంటనే సిహెచ్ఎస్ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్ ఓ మెసేజ్ కంపోజ్ చేసి సంస్థ వాట్సాప్ గ్రూప్ లో అలాగే సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్ ను బాగా వైరల్ చేసి ఓ గంట వ్యవధిలోనే సుమారు 72 వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది మెసేజ్ ను షేర్ చేసిన కొద్ది క్షణాల్లోనే మానవత్వంతో స్పందించిన ధర్మదాతలందరికీ చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు గతంలో కూడా ఇదే విధంగా ఎం.రాచపల్లి , మైలపల్లి హరిజనవాడ తిమ్మయ్య గారిపల్లి ఎస్టీ కాలనీ, పాత అనుంపల్లి, చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వ్యక్తికి వళ్లంతా ఖాళీ గాయాలైనప్పుడు, ఇలా అనేక సందర్భాలలో ఆసుపత్రులలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో చిట్వేలి హెల్ప్ లైన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సేవలందిస్తోంది చిట్వేలి పరిసర ప్రాంతాల్లోనే కాకుండా వేరే ప్రాంతాల్లో కూడా ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలిసిన వెంటనే సిహెచ్ఎస్ సభ్యులు ఎంతో గొప్ప మనసుతో స్పందించి సహాయ సహకారాలు అందించడం పట్ల జిల్లాలోని ఇతర స్వచ్ఛంద సంస్థలు హర్షం వ్యక్తం చేస్తున్నారు మానవసేవే మాధవసేవ అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వం అని సిహెచ్ఎస్ సంస్థ వ్యవస్థాపకులు మన్నూరు భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు ప్రతి ఒక్కరు సమాజానికి తమ వంతుగా ఎంతో కొంత సాయం చేయాలనే కోరిక ఉంటుందని అలాంటివారికి సిహెచ్ఎస్ సంస్థ చాలా మంచి ప్లాట్ ఫామ్ అని సమాజ సేవ చేయాలనుకున్న వారు తమ సంస్థలో సభ్యత్వం తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడానికి ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి, ఆదిపరాశక్తి ఆడిపుర గంజి వార్పు మహోత్సవము



తిరుపతి జిల్లా :మల్లంగుంట చెక్ పోస్టు, 150 అడుగుల బైపాస్ రోడ్డు, తిరుపతి రూరల్, సి.ఆర్.111 ఓంశక్తి దేవాలయములో అతి వైభవముగా ఆడి నెల గంజి అమ్మ వారికి ప్రత్యేకమైన అభిషేకం, అలంకరణ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓం శక్తి భక్తులు, 500 మంది గంజి ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగినది.ఓం శక్తి జిల్లా అధ్యక్షులు శక్తి టి. గంగాధరం ఆధ్వర్యంలో సుమారు 3 లక్షల రూపాయల విలువైన వస్తువులను నిరుపేద అయినటువంటి మహిళలకు ఉచితముగా . కుట్టుమిషన్లు, ఇడ్లీ పాత్రలు, 30 కేజీల అన్నం దబరాలు, వస్త్రదానం, రైతులకు (స్ప్రే మిషన్లు.. మొక్కలు కత్తిరించే యంత్రము మరియు చిన్న పిల్లలకు బుక్కులు, పెన్నులు, బాక్సులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులైనటువంటి శ్రీ తాళ్ళపాక రాము మరియు మల్లంగుంట పంచాయితీ సర్పంచ్ రామచంద్రయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా 500 మందికి అన్నదానము, పసుపు-కుంకుమ, తీర్థ ప్రసాదాలు ఇవ్వడంజరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శక్తి కన్నప్ప, శక్తి ముత్తు, శక్తి సుబ్రమణ్యం (శివమణి), శక్తి ఉమాపతి, శక్తి మణి, శక్తి బాబు, శక్తి గోవిందన్, శక్తి కృష్ణన్, శక్తి కుప్పస్వామి, శక్తి యోగానంద మరియు భక్తులు పాల్గొన్నారు.

## బీసీలకు అండ తెలుగుదేశం జెండా

### మాజీ మండల కార్యదర్శి వేణు యాదవ్



ఆగిరిపల్లి ,జులై25 ,ప్రజా పాలన (ప్రతినిధి): రాష్ట్రంలో ఎన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చినా,బీసీలకు అండ తెలుగుదేశం జెండా మాత్రమేనని, ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శోభనాపురం గ్రామ సర్పంచ్ నక్కనబోయిన వేణు యాదవ్ అన్నారు .మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో మంగళవారం విలేకరుల సమావేశంలో వేణు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ స్థాపించక ముందు, ఒక్క బీసీ కులానికి చెందిన నాయకుడు కూడా ఆర్థిక, రెవెన్యూ ,హెూం మంత్రి గా పదవులు చేపట్టలేదని అన్నారు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అన్న నందమూరి ఎన్టీ రామారావు 1982 సం,రం లో తెలుగుదేశం పార్టీ స్థాపించి ,అధికారంలోకి వచ్చేవరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ కులాలకు అండ లేదని ,రాజ్యసభ సభ్యురాలు గా ఒక బీసీ మహిళ గుండు సుధారాణిని ఆనాడు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందని తెలిపారు .అన్న స్వర్గీయ ఎన్టీఆర్ మండలాలు ఏర్పాటు చేసి, బీసీ కులాలకు పంచాయతీ సర్పంచులు, మండలా అధ్యక్షులు, మండల ,జిల్లా సభ్యులుగా జిల్లా పరిషత్ చైర్మన్లు తదితర పదవులకు రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపి దేనని అన్నారు. ఆయా బిసి కులాలకు అధికార పదవులు చేపట్టారు అంటే ,అది అన్న ఎన్టి రామారావు పుణ్యమేనని ,టిడిపి ప్రభుత్వంలో నే కల్లుగీత కార్మికులకు (గౌడ కులస్తులు) వారి రక్షణ కొరకు, అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో టిడిపి అధ్యక్షులుగా బీసీ కులాల చెందినవారేనన్నారు .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర హెూం మంత్రిగా బీసీ (గౌడ) తుడా చైర్మన్ గా బీసీ (యాదవ) తదితర పదవులకు బీసీలకు అవకాశం ఇచ్చారని, బీసీలు అంటేనే టిడిపి ,టిడిపి అంటేనే బీసీలు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఐదేళ్లు టిడిపి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఒక బీసీ యాదవ టీటీడీ చైర్మన్ పదవి బీసీ యాదవ ఉపముఖ్యమంత్రి బీసీ గౌడ ఇలా అనేక పదవులు బీసీ కులాలకు ఇచ్చారని అన్నారు ఈరోజు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం లో టీటీడీ చైర్మన్ దగ్గర నుంచి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సర్ వరకు అగ్రకులాలకే( రెడ్డి) నని, మచుకైనా ఒక్క బీసీ నాయకుడికి చెప్పుకోదగ్గ పదవి లేదని తెలిపారు. ఇప్పటికీ ఎప్పటికైనా బడుగు బలహీన వర్గాలకు కులాలకు అండ తెలుగుదేశం జెండాని అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర కు ఏ గ్రామానికి వెళ్లిన ఏ జిల్లాకు వెళ్లిన జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సహా మరియు తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లకు, శ్రీనివాస్ యాదవ్ తదితరులకు తెలుగుదేశం పార్టీయో రాజకీయ జన్మనిచ్చిందని , నూజివీడు నియోజకవర్గంలో ఉన్న అధికార పార్టీ ముఖ్య నాయకుల రాజకీయ జన్మ కూడా టిడిపి లోనేనని ప్రారంభమైనదని వేణు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు, తోటపల్లి గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు ,ఈదర గ్రామ సర్పంచ్ దొండపాడు ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సహకారంతో జగనన్న సురక్ష పండుగ



చిత్తూరు జిల్లా : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వివరాల మరియు యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఆర్కే రోజా సోదరులు వై రాంప్రసాద్ రెడ్డి ఈరోజు బుధవారం విజయపురం మండలం శ్రీరాంపురం సచివాలయం పరిధి నందు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేవుడు దయతో జగనన్న సహకరితో మీ అందరి ఆశీర్వాదంతో జగనన్న సురక్ష ఒక పండుగ వాతావరణంల ఈరోజు జరుపుకుంటున్న మంటే సంతోషంగా ఉంది ఎందుకంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంటి మనసున్న నాయకుడు మన ముఖ్యమంత్రి ఉండడం మన అందరి అదృష్టం అన్నారు. రాజకీయాల్లో గతంలో చూస్తే ఎన్నికలు వచ్చినప్పుడు వాగ్దానాలు చేయడం, ఎన్నికలు అయిపోయిన తర్వాత అరకొర చేసి మమ అనిపించే వారని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు గానీ మహిళలకు గాని విద్యార్థుల గాని ఆయన చేసిన సేవ ఎంత గొప్పదని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు మేడిషన్ కిట్స్, వాక్సినేషన్ కిట్స్, మందులు ఇచ్చి రాష్ట్రంలో డబ్బులు కొరత వున్నా సంక్షేమ పథకాలు అందిస్తూ మీ ఆరోగ్యాన్ని కాపాడిన విషయాన్ని గుర్తుచేసుకోవాలని కోరారు.విజయపురం మండలం శ్రీహరిపురం సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా అక్షరాల 08 కోట్ల 93లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.అంతేకాకుండా ఈరోజు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 250 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు, హౌసేహెూల్డ స్ప్లిటింగ్, ఫ్యామిలీ మెంబెర్స్ సర్టిఫికెట్స్ , ఆధార్ మొబైల్ లింకింగ్, రేషన్ కార్డు చేర్పులు విభజనలు చేసి సర్టిఫికెట్లు, ఇద్దరికి మ్యారేజ్ సర్టిఫికెట్లు బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విజయపురం ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కో ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీడీఓ, ఎమ్మార్వో , పరిశీలకులు, స్పెషల్ ఆఫీసర్, మండల అధికారులు, సచివాలయ కన్వీనర్, సచివాలయ సిబ్బంది, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా ని కలిసిన సినీ నటి రమ్యకృష్ణ



చిత్తూరు జిల్లా: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడాశాఖ మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజాని ఆమె స్నేహితురాలు, ప్రముఖ సినీ నటి శ్రీమతి రమ్య కృష్ణ మంగళవారం నగరిలోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి తిరుగు ప్రయాణంలో నగరిలోని మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా స్వగృహంలో స్నేహపూర్వకంగా కలిశారు. ప్రముఖ సినీ నటి శ్రీమతి రమ్యకృష్ణని సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పుత్తూరు, నగరి మునిసిపాలిటి, నగరి, పుత్తూరు, వడమాలపేట, నింద్ర, విజయపురం మండలాలకు చెందిన ప్రముఖ నాయకులు ప్రజాప్రతినిధులు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్నేరు వరద ఉద్రతిని పరిశీలించి వృక్షాలను తొలగించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు జులై 26 ప్రజా పాలన ప్రతినిధిమం డల కేంద్రమైన పెనుగంచిప్రోలు మున్నేరు కజ్ వే వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటిలో పెద్ద పెద్ద వృ క్షాలు కొట్టుకొని వచ్చి కాజు వే కానాలకు అడ్డుప డగా ఆ ప్రమాదాన్ని గమనించిన నందిగామ ఎసిపి జనా ర్దన్ నాయుడు జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన కిరామ్ పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయ తీ స ర్పంచ్ వేల్పుల పద్మ కుమారి దగ్గర ఉండి అప్ప టిక ప్పుడు జెసిబి ని పిలిపించి స్వయంగా కాజువేకి అడ్డు పడిన భారీ వృక్షాలను తొలగించారువర్షంలో త డు స్తూ పోలీస్ అధికారులు సర్పంచ్ గ్రామాభివృద్ధి కమి టీ చైర్మన్ వేల్పుల రవికుమార్ కష్టపడి చెత్త చెట్లు అ డ్డు లేకుండా తొలగింపజేశారు ఈ సందర్భంగా ఏసిపి జనార్దన్ నాయుడు మాట్లాడు తూ స్థానిక పోలీసులు రెవెన్యూ అధికారులు పంచా యతీ సిబ్బంది అప్రమ త్తంగా ఉండి కాజ్ వే వద్ద ప్రవా హానికి అడ్డుపడే వృ క్షాలను గమనిస్తూ ఉండాలని సూచించారు దిగువ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఆయన సూచించారు వృక్షా లను తొలగించేం దుకు తగిన చొరవ చూపిన సర్పంచ్ పద్మకుమారి దంపతులను ఆయన అభినందించారు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ మండల సమైక్య అధ్యక్షురా లు కాకాని పద్మ వార్డు సభ్యులు బత్తుల ఆంజనేయు లు యువజన నాయకులు ఓర్సు గోప య్య ముసిబో యిన సైదులు అనిగండ్లపాడు పిఎసిఎ స్ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరావు మండల బీసీ నా యకులు కొత్త పల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్నిప్రారంభించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



గ్రా మపంచాయతీ కార్యాలయం నందు బుధవారం ప్ర భుత్వ హెూమియో వైద్యశాలనందిగామ, ప్రభుత్వ ఆ యుర్వేద వైద్యశాల అనిగండ్లపాడు. డాక్టర్ డి దుర్గా మల్లేశ్వర రావు బిహెచ్ఎంఎస్ డాక్టర్ వై ప్రియదర్శిని బిఏఎంఎస్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రా మపంచాయతీ పరిధిలో ప్రతినెల మూడవ బుధవా రం ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని కా వున గ్రామ ప్రజలు ఈ వైద్య సహాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి శ్యాంబాబు మండల మహిళా సమా ఖ్య అధ్యక్షులు కాకాని పద్మ .తదితరులు పాల్గొన్నా రు

## చొప్పరమెట్లలో గంజాయి విక్రేత అరెస్ట్



ఆగిరిపల్లి, జులై 26, ప్రజా పాలన (ప్రతినిధి):ఎస్సై నంబూరు చంటి బాబు కు రాబడిన సమాచారం మేరకు ఆగిరిపల్లి డిప్యూటీ తాసిల్దార్ పవన్ కుమార్ తో మండల పరిధి చొప్పరమెట్ల గ్రామంలో బుధవారం గంజాయి విక్రతను అరెస్టు చేసి, 1230 గ్రాములు గంజాయి ను స్వాధీనం చేసుకున్నట్లు ఆగిరిపల్లి ఎస్సై నంబూరు చంటి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చొప్పరమెట్ల గ్రామానికి చెందిన పలగాని కృష్ణారావుకి గత 40 సంవత్సరాలుగా బీడీ త్రాగే అలవాటు ఉండి, మూడు సంవత్సరాల క్రితం విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద గంజాయి కొనుగోలు చేసి తాగేవాడని,అప్పటినుండి అది వ్యసనమై పలుమార్లు రైల్వే స్టేషన్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి ,చొప్పరమెట్లలో తాగేవాడని తెలిపారు. అకస్మాత్తుగా డబ్బులు అవసరమై విజయవాడ రైల్వే స్టేషన్ లోనే గంజాయిని ఎక్కువ రేటుకి అమ్ముదామని, చెప్పరమెట్ల సెంటర్ వద్ద గంజాయి సంచి తో, బస్సు లేదా ఆటో కొరకు వేచి చూస్తుండగా అతను అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సదరు ఈ కేసును నూజివీడు రూరల్ సీఐ ఆర్ అంకబాబు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయాలి



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి .జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి): భారతీయులు లిజీరోలి ను కనిపెడితే అధికార పార్టీ నాయకులు మాత్రం అదే లిజీరోలి ను డోర్ నెంబర్ గా చేసుకొని వదుల సంఖ్యలో లిఓట్లులి చేర్చవచ్చుని కనిపెట్టారని లిజై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి ఆరోపించారు. బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో లిజై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలోలి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజుపాలెం మండలం బలిజేపల్లి158 బూత్ లో జీరో డోర్ నెంబర్ పై 22 ఓట్లు, నకరికల్లు మండలం గుండ్లపల్లి 175 బూత్ లో 18 ఓట్లు., నకరికల్లు 181 బూత్ లో 15 ఓట్లు నమోదైయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో సత్తెనపల్లి తో పాటు నాలుగు మండలాల్లో 274 పోలింగ్ కేంద్రాలు ఉండగా 197 కేంద్రాల్లో జీరో డోర్ నెంబర్లపై ఓట్లు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా సత్తెనపల్లి పట్టణంలో 32, 51, 54 బూత్, సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ లో 101బూత్ , రాజుపాలెం మండలంలో రెడ్డిగూడెంలో 123, 125, అనుపాలెం 137, 148 నెమలిపురి, గణపవరం 151, 156 ఉప్పలపాడు 164, నకరికల్లు మండలం నర్సింగపాడు లో 179, 190 నకరికల్లు 229 చేజర్ల.,ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం 273 తదితర బూతులలో ఒకే డోర్ నెంబర్లలో 10 కంటే ఎక్కువ ఓటర్లు నమోదైయ్యాయని వివరించారు. గతంలో బూత్ లెవల్ అధికారులు రెవెన్యూ, పురపాలక, పంచాయతీ అధికారులు బాధ్యతలు నిర్వహించేవారన్నారు. అయితే ప్రస్తుతం ఓటర్ల జాబితా తయారీలో ఆయా అధికారల పాత్ర తగ్గించటం వలనే జాబితా రూపకల్పన లో చాలా వరకు అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకోకుండా ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయాలని సూచించారు. ఓటర్లు కూడా తమ ఓటు ఉందో లేదో ఓటర్ల జాబితాలో ఒకసారి పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. జాబితాలో పేరు లేకపోతే తక్షనమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, మహంకాళి వెంకట్రావు, రాజా, అబ్రహం, షేక్ జానీ, జిలాని, కరిముల్లా, కె.శ్రీనివాసరావు, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జివీ పై తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గం: మానుకొండ శివప్రసాద్



పల్నాడు జిల్లా. వినుకొండ. జూలై 26 (ప్రజాపాలన ప్రతినిధి.): వినుకొండ మండలం వెంకుపాలెం రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 1 ప్రభుత్వం భూమిలో మట్టిని అక్రమంగా తరలించిందే కాక అధికారం ఉందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పై తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ రావు ఖండించారు. ఈ సందర్భంగా మానుకొండ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ కొండ పోరంబోకు భూమిలో అక్రమంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన ఆవుల ఫారంకు వేల ట్రక్కులు మట్టిని తరలిస్తే చర్యలు తీసుకోవలసిన అధికారులు ఆందోళన చేపట్టిన టిడిపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్బలంతోనే పోలీసులు ఆంజనేయులుపై కేసు నమోదు చేశారని శివప్రసాద్ పేర్కొన్నారు. అధికార పార్టీ వైకాపాకు తొత్తులా కొంతమంది పోలీసుల తీరు ఉందని.. తెదేపా నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టించడం దొంగల పార్టీకి దినచర్యగా మారిందని శివప్రసాద్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు అధికారులను ఒత్తిళ్లకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టించడం చూస్తే స్వేచ్ఛను హరించడమేనని ఇటువంటి దుశ్చర్యలను ప్రజాస్వామికవాదులు ఖండించాలని అన్నారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, టిడిపి నాయకులు కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అక్రమంగా తన ఆవుల ఫారంకు మట్టిని తరలించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు..

# జగనన్న సురక్ష గ్రామానికే సు'రక్ష'



రెంటచింతల. జూలై 26..(ప్రజాపాలన ప్రతినిధి): మండలం కేంద్రమైన రెంటచింతల-3 గ్రామ సచివాలయం నందు సర్పంచ్ గ్రశ్రీమతి పూజల పుష్పవతి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సదరు కార్యక్రమానికి ఎంపీపీ దాసరి చౌడేశ్వరి ,వైస్ ఎంపీపీ ఏరువా శౌరెడ్డి,తహశీల్దార్ కె.పుల్లారావు,ఈఓ (పీఆర్%డ%డిఓ)సిహెచ్. రామచంద్ర రావు,ఆర్డబ్ల్యూ (ఏ.ఈ) %ఖ%. నరేంద్ర రెడ్డి,మండల వ్యవసాయ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి"హౌసింగ్ ఏఈ శ్రీనివాస రావు,యమ్ జి న్ ర్ ఈ స్ (ఏ పి ఓ ) జయచంద్ర,అంగన్వాడి సూపర్వైజర్ మేడం గారు, మండల సచివాలయ కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి మరియు గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొని ప్రజల సమస్యలను పరిశీలించి వారికి కావలసిన 11 రకాల సర్వీసులను అందజేయడమైనది.

# డబ్బు సంపాదన కోసం కాదు.. ప్రజాసేవ చేయడానికే..

### డా. కోడెల అనుచరుడుగా ఉన్న... అధిష్టానం ఆదేశిస్తే నరసరావుపేట తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తా

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 26 (ప్రజా పాలన ప్రతినిధి.): మాజీ మంత్రివర్యులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు అనుచరుడిగా ఉన్న 1983 నుండి రాజకీయాల్లో ఉన్న అధిష్టానం ఆదేశిస్తే నరసరావుపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తా అని నరసరావుపేట ప్రముఖ వైద్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. విలేకరుల సమావేశంలో కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1983 నుండి తమ కుటుంబం అంతా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని తమ కుటుంబం ఎప్పుడు పార్టీని విడిపోలేదని అన్నారు. టిక్కెట్టు ఆశిస్తున్నది సంపాదించుకోవటం కోసం కాదని నీతిమంతమైన రాజకీయం చేయదానికి , ప్రజలకు సేవ చేసే ముఖ్య ఉద్దేశ్యంతో టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. తన తమ్ముడు మండల పార్టీ అధ్యక్షుడు గా ను, మార్కెట్ యార్డ్ చైర్మన్ గాను , నరసరావుపేట పట్టణ అధ్యక్షుడిగాను పదవులు చేశారని ఎప్పుడు పార్టీకి విధేయులై ఉన్నామని అన్నారు నరసరావుపేట ఇన్చార్జిగా డాక్టర్ చదలవాడ అరవింద బాబును అధిష్టానం నిర్ణయించిందని ఎవరికి సీట్ ఇచ్చిన అందరం కలిసి అభ్యర్థిని గెలిపించుకుంటామని అన్నారు కొంతమంది తెలుగుదేశం పార్టీలో గ్రూపులు ఉన్నాయంటూ విష ప్రచారం చేస్తున్నారని అవి ప్రజలు నమ్మొద్దని అన్నారు అందరం పార్టీ కోసమే పని చేస్తున్నామని తెలిపారు అధిష్టానం ఎవరికి అవకాశం ఇచ్చిన అందరం కలిసికట్టుగా రానున్న 20 24 ఎన్నికలలో అభివృద్ధిని గెలిపించుకుంటామని అన్నారు ప్రస్తుతం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డాక్టర్ చదర అరుణ్ బాబుకు అందరం సపోర్ట్ చేస్తామని మాకు ఎలాంటి విభేదాలు లేవని అన్నారు ఒకవేళ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు జారీ చేస్తే తప్పక పోటీ చేస్తామని అన్నారు గతంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు గెలుపు కోసం ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేశామని తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామం వెళ్లాలని ప్రతి గ్రామంలో ప్రజలందరూ నాకు సహాయ సహకార అందిస్తారని అన్నారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు వచ్చిన అందరం సర్దుకుపోతామని అధిష్టానం ఆదేశిస్తే సిద్ధంగా ఉన్నామని డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు.

# పేదల వ్యతిరేకి భూ బకాసురుడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ..

### దళిత ప్రజా సంఘాల ప్రతిపక్ష పార్టీల జేఏసీ



పల్నాడు జిల్లా. వినుకొండ . జూలై 26( ప్రజాపాలన ప్రతినిధి): పేదల వ్యతిరేకి భూ బకాసురుడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ని రానున్న ఎన్నికలలో ఓడించండి... దళిత ప్రజా సంఘాల ప్రతిపక్ష పార్టీల జేఏసీ అన్నారు. బుధవారం వినుకొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి తెలుగుదేశం, జనసేన, బి.ఎస్.పి ,సిపిఐ సిపిఐ లిబరేషన్ పార్టీ,కాంగ్రెస్, ఏపీ గిరిజన సంఘం, ఎంఆర్పిఎస్, మాల మహానాడు, బీసీ సంక్షేమ సంఘం, పి డీఎం తదితర కుల ప్రజా సంఘాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఈ సమావేశానికి జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా సమన్వయకర్త గోదా జాన్ పాల్ అధ్యక్షత వహించగా పై సంఘాల పార్టీల ప్రతినిధులు పాల్గొని మాట్లాడటం జరిగింది తదుపరి జేఏసీగా ఏర్పడి, పిటిషనర్ కీర్తి పాటి వెంకటేశ్వర్లు కు భద్రత నిమిత్తం ఈ జేఏసీ IGని కలవనున్నట్లు,రానున్న రోజుల్లో బొల్లా బ్రహ్మనాయుడు చేసిన నియోజకవర్గంలో అవినీతి అక్రమాలపై కరపత్రం వేయనున్నామని బ్రాహ్మణపల్లి రెవెన్యూ జాలలపాలెం పంచాయతీలో గల 175 ఎకరాలు ప్రభుత్వ భూమిని రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ భూమి కబ్జాదారుల చేతుల్లో ఉండటం,ఆ ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సెంటు భూమి లేని వారు కోకొల్లోగా ఉన్నారని దానిపై స్పందించిన కీర్తిపాటి వెంకటేశ్వర్లు జై భీమ్ భారత్ పార్టీ నీ ఆశ్రయించి వాస్తవ పత్రాలతో అధినేత జడా శ్రవణ్ కుమార్ ద్వారా హైకోర్టులో పిల్ వేయడం జరిగిందని తదుపరి హైకోర్ట్ నాలుగు వారాలలో కౌంటర్ దాఖలు చేయాలని జిల్లా అధికారులు మరియు ఎమ్మెల్యేలకు నోటీసులు పంపిస్తే మీడియాలో తప్పుడు ప్రకటనలు చేయడం తన కుసంస్కృతికి నిదర్శనం అని, ఈ నియోజకవర్గంలో ఉన్న దళితులను కులం పేరు పెట్టి తిట్టిన సంస్కారహీనుడని, దళితులకు గ్రామాలలో చిన్న చిన్న భూములు ఉంటే అవి లాక్కొని జగనన్న కాలనీలు ఏర్పాటు చేశాడని, సుమారు 800 ఎకరాలు ఈ ప్రాంతంలో పేదల భూములు కాజేసిన భూ బకాసురుడు అని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం తన ఆనవాయితీ అని, కాజేసిన భూములు తిరిగి పేదలకు పంచేలా మా కార్యక్రమం ఉంటుందని,దళిత ప్రజా సంఘాలు ప్రతిపక్ష పార్టీలు జేఏసీ తీర్మానం చేసింది ఈ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు నేరెళ్ల రాజు జనసేన పార్టీ నాయకులు నిస్సంకర శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పివి సురేష్, కాంగ్రెస్ నాయకులు ఆర్కే నాయుడు, సిపిఎం నాయకులు బుదాల శ్రీను, ఎంఆర్పిఎన్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, సిపిఎం లిబరేషన్ పార్టీ నాయకులు ఎం చిదంబరం (సీతయ్య) ఏపీ గిరిజన సంఘం నాయకులు కోటా నాయక్ ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాశం నాగమల్లేశ్వరరావు, పిడిఎం మస్తాన్వలి, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్ ,గౌరవ అధ్యక్షులు దార్ల ఎర్రయ్య, మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, మాల మహానాడు మండల కార్యదర్శి పిడతల రాజా, పెనుమాల రమేష్, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గేరపాటి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పాలిత ఈశాన్య రాష్ట్రాల్లో మానవ హక్కుల ఉల్లంఘన



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత గిరిజన వర్గాలపై దాడులు నానాటికి పెరిగిపోతున్నాయని ఏపీసీసీ హ్యూమన్ రైట్స్ విభాగ చైర్మన్ మరియు లీగల్ ప్రొటెక్షన్ ఫోరం ఫర్ క్రిస్టియన్స్ ఫౌండర్ మన్నం రాజశేఖర్ ధ్వజమెత్తారు. శాంతిభద్రతలను నెలకొల్పాసిన కేంద్ర హోం మంత్రి వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను పడగొట్టి, విడగొట్టి బిజెపి ప్రభుత్వాలు ఏర్పాటు చేసే పనిలో ఉన్నారని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసపై ప్రధాని మౌనం హింసకు అనుకూలం అనేట్లుందని రాజశేఖర్ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ లో మణిపూర్ హింసాత్మక ఘటనలపై ప్రధాని ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ విపక్షాలు కలిసి డిమాండ్ చేయగా ప్రధాని కేవలం 36 సెకండ్లు మాత్రమే మాట్లాడి మొసలి కన్నీరు కార్చిన వైనంను దేశమంతా చూసి నిర్వేరపొయిందన్నారు. మోడీ పోకడలను దేశ ప్రజలు అసహ్యించుకొంటున్నారని, హింసను ఆపకపోవడం అంటే హింసను ప్రోత్సహించటమేనని బిజెపి పార్టీ ప్రధాన మంత్రి, హోం మంత్రికి అయన హితవు పలికారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మానవ హక్కులు ఉల్లంఘనకు సంబంధించి హై పవర్ హ్యూమన్ రైట్స్ విభాగానికి ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దాడి చేస్తున్నవారు బలమైన వర్గం, ఓట్లు శాతం ఉన్నవారైతే ఆ దాడిని ఖండించక మౌనం వహించడం ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తులకు తగదని గ్రహించాలని, బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ వుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# సెప్టిక్ ట్యాంకు నిర్వహణ లోపం

### విష జ్వరాల బారిన ప్రజలు



గోకవరం జులై 26 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో గోకవరం సంజీవయ్య నగర్ నందు గృహ యజమాని సెప్టిక్ ట్యాంకును నిర్వహణ లోపంతో తీవ్ర దుర్గంధం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతూ విష జ్వరాల బారిన పడుతున్నారు. వివరాల్లోకెళితే కెవిఎస్ డిగ్రీ కాలేజ్ సమీపంలో నాలుగు పోర్షన్ల ఇంటి యజమాని సెప్టిక్ ట్యాంకు వాటర్ ని బయటకు వదలడం వల్ల దిగువన ఉన్న గృహాల ప్రజలు డెంగ్యూ వంటి తీవ్ర విష జ్వరాల బారిన పడుతున్నారు. సదరు విషయాన్ని పంచాయతీ అధికారులకు తెలియజేయగా పలుమార్లు గృహ యజమానిని హెచ్చరించిన ఫలితం లేకుండా పోయింది. ఎన్ని మార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పోతుంది. గృహ యజమానిపై చర్యలు తీసుకోవడం లేదు. తాజాగా ఒకరు డెంగ్యూ బారిన పడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు గృహ యజమాని పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# మచిలీపట్నంలో ప్రముఖ వైద్యుని భార్య దారుణ హత్య

మచిలీపట్నం టౌన్ జూలై 26: ప్రజాపాలన :జవ్వారుపేటకు చెందిన పిల్లల వైద్యుడు డా. ఉమామహేశ్వరరావు భార్య డాక్టర్ రాధాను గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసం హత్య చేశారు. హత్య చేసిన తర్వాత ఆమె వంటిపై ఉన్న బంగారపు అభరణాలను తస్కరించి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ని రంగంలోకి దించి ఆధారాలు సేకరిస్తున్నారు. డీఎస్పీ మాధవరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించగా నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సర్వజన ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 27, జులై 2023

# రష్యాకు చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు

ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్ ఇటీవలి కాలంలో విదేశాలలో రూపాయి మారకంలో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడానికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ప్రవాస భారతీయులు అధికంగా నివసిస్తున్న, భారతీయ పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో సందర్శించే దేశాలలో రూపాయి మారకంలో కొనుగోళ్ళు చేయడానికి రూపే కార్డును వినియోగించే విధంగా మన దేశం ఒప్పందాలు చేసుకొంటోంది. ఈ మేరకు యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్‌తో సహా వివిధ గల్ఫ్ దేశాలతో భారత్ ఒప్పందాలు చేసుకున్నది. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల సందర్భంగా దీన్ని భారత్ సాధిస్తున్న విజయంగా కూడ ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలకు మూలమైన అమెరికా డాలర్‌కు క్రమేణా ప్రత్యామ్నాయ కరెన్సీగా భారతీయ రూపాయి అవతరిస్తుందని కూడ కొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదు, ఆ దిశగా అడుగులు వడివడిగా ముందుకు పడుతున్నట్లుగా కూడ విశ్వసిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులలో భారత్ ఒక నిర్ణయాత్మక పాత్ర పోషించిందని ఒక వర్గం భజన చేస్తోంది. అదే విధంగా చైనాను పూర్తిగా కట్టడి చేయడం ద్వారా ప్రధాని మోదీ భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దారని వారు ఢంకా బజాయించి మరీ చెబుతారు. నిజానికి ఈ అంశాలతో పాటుగా అన్నింటా భారత్ సఫలీకృతం కావాలని ప్రతీ భారతీయుడు కోరుకుంటున్నాడు. మరి వాస్తవాలు ఎలా ఉన్నాయి? దుబాయి లేదా సింగపూర్‌లో దుకాణాలు భారతీయ రూపే కార్డులను స్వీకరించడమేమో గానీ చమురు దిగుమతులకు గాను రష్యాకు మన దేశం రూపాయిల్లో కాదు కదా, విదేశీ మారకం అందునా చైనా కరెన్సీ యువాన్లలో చెల్లింపులు చేస్తోంది! ఒక్క చైనా యువానే కాదు, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ కరెన్సీ అయిన దిర్హాంలలో కూడా రష్యాకు చెల్లింపులు చేస్తున్నదనేది ఒక పచ్చి నిజం. భారతీయ రూపాయిను దేశం వెలుపల కూడ స్వీకరించే విధంగా కృషి చేస్తున్నానంటున్న ప్రభుత్వమే సాక్షాత్తు విదేశీ కరెన్సీ అందునా చైనా మారకంలో చైనాకు కాకుండా మరో దేశానికి చెల్లింపులు చేస్తుందంటే దిగ్భ్రాంతి కల్గించక మానదు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన అనంతరం అమెరికా, ఐరోపాల ఆంక్షల నేపథ్యంలో రష్యా తన విదేశీ మారకంగా చైనా యువానును అనధికారికంగా వాడుకొంటోంది. రష్యా నుంచి చౌక ధరలకు అందరి కంటే ఎక్కువగా చమురు దిగుమతి చేసుకుంటున్నామంటున్న సర్కారు మరి ఎందుకు తక్కువ ధరకే సామాన్యుని బండిలో పెట్రోలు పోయడం లేదు? ఈ ప్రశ్నకు సమాధానం లేదు. అలాగే రష్యా చమురుకు విదేశీ మారకంలో అందునా చైనా కరెన్సీలో ఎందుకు చెల్లింపులు చేస్తున్నారన్న ప్రశ్నకూ జవాబు లేదు. భారతీయ రూపాయి మారకంలో రష్యాకు చెల్లింపులు చేశారనేది కూడా నిజమే కానీ రూపాయి మారకంలో స్వీకరిస్తే, భారత్ నుంచి పెద్దగా దిగుమతులు లేనందున రూపాయి తమకు గుదిబండగా మారుతుందని రష్యా భావిస్తోంది. అందుకే రూపాయిల్లో చెల్లింపులను అంగీకరించడం లేదు. ఇది, మన రూపాయి పరిస్థితికి అద్దం పడుతోంది. అసలు రూపాయి మారకం విలువ ఎందుకు క్షీణిస్తోంది? పాలకులు చెప్పలేకపోతున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారతీయ రూపాయి మారకం విలువ క్షీణించిందన్నది ఒక వాస్తవం. అంతర్జాతీయంగా ఏకాకిని చేయడం ద్వారా చైనాను కట్టడి చేసినట్లుగా చెబుతున్న సర్కారు మరి ఏ విధంగా యువాన్లలో రష్యాకు చెల్లింపులు చేస్తోంది? ఒక్క యువాన్లే కాదు. సరిహద్దు వివాదం, ఉద్రిక్తతల మధ్య సర్కారు గంభీర ప్రకటనలు ఎలా ఉన్నా క్షేత్రస్థాయిలో సరిహద్దు వద్ద కానీ దేశంలోని వర్తక రంగంలో గానీ చైనాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నది. చైనాతో భారత వాణిజ్య లోటును పరిశీలిస్తే ఈ నిజం అవగతమవుతుంది. చమురు దిగుమతుల వలన రూపాయిపై భారం పడుతుందంటే అర్థం చేసుకోవచ్చు. అయితే ఆత్మనిర్భర్, మేక్ ఇన్ ఇండియాను విజయవంతంగా అమలు చేస్తున్నామంటున్న సర్కారు మాములు వస్తువులను సైతం విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడాన్ని ఏమనుకోవాలి? 2013-14లో 36 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ వాణిజ్య లోటు క్రమేణా హెచ్చుతూ 2022-23 ఆర్థిక సంవత్సరాంతానికి 135 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఆత్మనిర్భర్, మేక్ ఇన్ ఇండియా అంటున్న మోదీ సర్కార్ చైనా ఉత్పత్తులను తగ్గిస్తాం, వీలయితే బహిష్కరిస్తామని కూడ పలు మార్లు ఉద్ఘాటించింది. వాస్తవానికి అది ఆచరణ సాధ్యం కాదని చైనా దిగుమతుల గణంకాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రామాలలోనూ నగరాలలోనూ వెలుస్తున్న చైనా బజార్లు మన మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో చెప్పడానికి ఒక తార్కాణం మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు మొదలు దేవుళ్ళ పూజ సామాగ్రి వరకు మన దేశీయ అవసరాలను తీర్చడానికి మనం పూర్తిగా చైనా ఉత్పత్తులపై ఆధారపడుతున్నాం. దేశీయ అవసరాలతో పాటు వివిధ పారిశ్రామిక ఉత్పత్తుల ఉత్పాదకత కోసం సైతం చైనా నుంచి ముడి పదార్థాల దిగుమతులపై ఆధారపడుతున్నాం. ఆర్థిక వ్యవస్థను అంతర్గతంగా ఈ రకంగా కుదేలుపరుస్తున్న సర్కారు బయట మాత్రం గొప్పలు చెప్పుకొంటుంది, దురదృష్టవశాత్తు భావోద్వేగాల రచ్చలో కీలకమైన ఈ మౌలిక ఆర్థికాంశాలను భారతీయ సమాజం విస్మరించడం మరింత విచారకం.

# కుల నిర్మూలన దినోత్సవంగా

# మహాకవి కత్తిపద్మారావు పుట్టినరోజు వేడుకలు

ఆధునిక భారతదేశంలో పూలే అంబేద్కర్‌ల తర్వాత కులనిర్మూలనకోసం నిరంతరంగా పరిశ్రమిస్తు ఉద్యమం చేస్తూ కుటుంబం మొత్తం కులాంతర వివాహాలు చేసుకుని కులనిర్మూలనా దిశగా అడుగు వేస్తున్నా అభినవ అంబేద్కర్ మహాకవి డా॥ కత్తి పద్మారావు గారు. ఈ సంవత్సరం ఆయన జన్మదినోత్సవాన్ని కుల నిర్మూలనా దినోత్సవంగా జరవుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయం. నిజానికి ఆయన పుట్టిన రోజు వేడుకలు ప్రతి సంవత్సరం జులై 27వ తేదీన కవులతోను, కళాకారులతోను, దళిత ఉద్యమ నాయకులతోను, ఆత్మీయులతోను కలిసి ఆత్మీయ సమ్మేళనంగా జరుపుతారు. ఈ సంవత్సరం కుల నిర్మూలనా దినోత్సవంగా జరపాలని నిర్ణయించడం ప్రత్యామ్నాయ సాంస్కృతి నిర్మాణానికి వేసిన ముందడుగుగా చెప్పుకోవచ్చు. నేడు భారతదేశంలో కుల నమీకరణలు చేస్తూ రాజకీయాలు చేస్తున్నారు. కులం పేరు ఎత్తని రాజకీయ నాయకుడు లేడంటే అతిశయోక్తి కాదు. భారతదేశం మొత్తం ఎన్నికలన్ని కుల సమీకరణాలతోనే జరుగుతాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన ప్రపంచం మొత్తం కుల రహిత సమాజం కావాలని పాశ్చాత్య దేశాలలో ఎందరో కోరుకుంటున్నా ఈ తరుణంలో మన దేశంలో మాత్రం ఇంకా కుల రాజకీయాలు నడుస్తున్నాయంటే కులం యొక్క ప్రాధాన్యత ఎంత వుందో అర్థం చేసుకోవాలి. నిజానికి నేటి యువత కుల నిర్మూలనా దిశగా అడుగులు వేస్తుంది. ఎంతోమంది యువతీ యువకులు విదేశాలలో ఉన్నవారు మరియు ఇక్కడ ఉద్యోగాలు చేసుకుంటు స్థిరపడినవారు స్వయం ఉపాధి చేసుకుంటున్న వారు తమకు నచ్చిన వారిని ఇష్టపడి వివాహం చేసుకుంటున్నారు. వారందరు జ్ఞానవంతులు. మనుషులు కులానికి పుట్టరని అర్థం చేసుకున్నవారు. మనుషులు మనుషులకే పుడతారని నమ్మినవారు. పిల్లలు పుట్టడానికి కులంతో పనిలేదని పైగా ఎవరికి వారు అదే కులం వారిని లేదా వారి కుటుంబంలోని వారినే వివాహం చేసుకోవడం వలన సమస్యలు వస్తున్నాయని అర్థం చేసుకున్నారు. అందుకే వారు ఇష్టమైన వారిని వివాహం చేసుకుని మరొక కొత్త తరాన్ని సృజన చేస్తున్నారు. ఇది ఎంతో ఆహ్వానించదగ్గ పరిణామం. దీని వలన దేశంలో మరొక కొత్త రక్తం, కొత్త తరం ఆవిర్భవిస్తుంది. బలమైన తేజోవంతమైన దీర్ఘాష్యు కలిగిన అధిగ రోగనిరోధక శక్తి కలిగిన తరం ఆవిర్భవిస్తుంది. ఇది దేశానికి శుభ పరిణామం. మరొక ప్రక్క మనువాదులు మతం అడ్డుపెట్టుకొని దేవుడుని అడ్డుపెట్టుకొని రాజకియం చేస్తున్నారు. ఈనాడు భారతదేశంలో ఎన్నో రాష్ట్రాలలో కులం సంఘర్షణలు జరుగుతున్నాయి. దానికి ఒక వర్గం రెచ్చగొడుతూ ఉంటుంది. అమాయకులైన యువతను కుల తత్వంతోను, మత తత్వంతోను రెచ్చగొడుతూ ప్రశాంతంగా ఉండే సామాన్య జనంలో విద్వేశాలు సృష్టిస్తున్నారు. ఇది దేశానికి దేశ ఐక్యతకు చాలా ప్రమాదకరం. ఇప్పుడిప్పుడే చదువుకొని అభివృద్ధి వైపు ప్రయాణం చేస్తున్న యువతలో ఈ రకమైన ధోరణి వలన దేశ భవిష్యత్తుకు చాలా పెద్ద దెబ్బ తగులుతుంది. ఈనాడు ఐటీ రంగంలో భారతదేశంలోని యువత ప్రపంచంలోనే ముందడుగులో వుంది. అమెరికా భారతీయ విద్యార్థుల కోసం ముఖ్యంగా కంప్యూటర్ రంగంలో నైపుణ్యత కలిగిన వారి కోసం స్వాగత ద్వారాలు తెరిచివుంది. జర్మనీ, జపాన్, స్విడ్జర్లాండ్ వంటి యూరప్ దేశాలలో కూడా నేటి యువత విరివిగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారు. ఇంకా సౌది అరేబియా, దుబాయ్ లాంటి దేశాలలో ఎంతో మంది కులం గోడలు దాటి పనిచేయటానికి వెళున్నారు. వీరందరు అక్కడ కలిసిమెలసి ఉంటారు. కులాలను వదిలివేస్తారు. ఐక్యంగా పనిచేస్తారు. ఆర్థికంగా పరిపుష్టం అవుతారు. కాని ఇంకా భారతదేశంలో మాత్రం కొంతమంది కుల చట్రాలలో బిగుసుకు పోతున్నారు. దానివలన వారు ఎంత నష్టపోతున్నారో వారు గుర్తించలేకపోతున్నారు. ఇప్పుడు కులానికి తోడు మతం కూడా ఆజ్యం పోస్తుంది ఇది మరింత ప్రమాదకరం. మనది సెక్యులర్ భారతదేశం ఇక్కడ మత స్వేచ్ఛ ఉంది. నాస్తికవాదం, హేతువాదం, చార్వాకవాదం, లోకాయత వాదం లాంటి అన్ని వాదాలు ఫరిడవిల్లాయి. ఇక్కడ భావాలు చర్చించబడాలి. అన్ని మతాలను గౌరవించాలి. నీవలే నీ పొరుగువారిని ప్రేమించమన్న క్రైస్తవ మతం, సబ్‌కా మాలిక్ ఏక్ హై అన్న ముస్లిం మతం, 33 కోట్ల దేవతలున్న పరమాత్మ ఒక్కడే అన్న హిందూమతం మానవుడే గొప్పవాడన్న బౌద్ధమతం, జైనమతం, సిక్కుమతం అన్నికూడా మంచినే బోధిస్తాయి. ఇదంతా నాణానికి ఒకవైపు అయితే మరొక వైపు ఫాసిస్టు శక్తులు ప్రజల మనోభావాలను రెచ్చగొడుతూ వైశామ్యాలు సృష్టిస్తూ, అల్లర్లను సృష్టిస్తున్నాయి. మణిపూర్‌లో గత నెలలుగా రెండు తెగల మధ్య జరిగే అల్లర్లలో ఎంతోమంది మరణిస్తున్నారు. కొన్ని వందల మంది గాయాలపాలవుతున్నారు. మరికొందరు వారి స్థానాలను వదిలి పారిపోతున్నారు. ఎన్నో ప్రార్థనా మందిరాలు ధ్వంసం



చేయబడ్డాయి. వారి ఇళ్ళను ఆస్తులను దోచుకుంటున్నారు. అక్కడ ప్రజలకు రక్షణ కల్పించవలసిన ప్రభుత్వాలు పట్టనట్టు ఉంటున్నాయి. ఈ ధోరణి చాలా ప్రమాదకరం గుజరాత్‌లో జరిగిన గోద్ర తరహా సంఘటనలు, కర్ణాటకలో చర్చీలపై దాడులు మణిపూర్‌లో సంఘటనలు ప్రపంచంలో భారతదేశ స్థాయిని దిగజారుస్తాయి. దేశంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే వారి ఉద్వేగాలను, అరాచకత్వాన్ని, అమానవీయం సంఘటనలను నిరసిస్తూ మానవుడే మహనీయుడని దేశం రాజ్యాంగ బద్ధంగా నడవాలని అంబేద్కర్ ఆశయాలతో మాత్రమే ఈ దేశం ముందుకు పోతుందనే గట్టి నమ్మకంతో పనిచేస్తూ ఇప్పటికీ అంబేద్కర్ గురించి పరిశోధన చేస్తూ ఎనభై పైగా గ్రంథాలను రచించిన అభినవ అంబేద్కర్ మహాకవి డా॥ కత్తి పద్మారావు గారి డెబ్బైవ పుట్టిన రోజు వేడుకలను కుల నిర్మూలనా దినోత్సవంగా జరపాలని ఆయన అభిమానులు తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషించదగినది. ఇది ప్రత్యామ్నాయ సాంస్కృతి నిర్మాణంలో వేసిన ముందడుగుగా అభివర్ణించవచ్చు. వ్యక్తిగతంగా డా॥కత్తి పద్మారావు గారు హేతువాది నాస్తికుడు, ఆయనకు కులం లేదు, ఆయన కుటుంబం మొత్తం కులాంతర వివాహం చేసుకున్నారు. వారంతా కలిసే జీవిస్తారు. కలిసే ఉంటారు. వారి ఇంట్లో ప్రతి సంవత్సరం జనవరి 1న అందరూ కలుస్తారు. అది ఒక్కటే వారు పండుగగా జరుపుకుంటారు. ఆరోజు ఆయన ఆత్మీయులు కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం జరుపుతారు. మరలా జూలై 27వ తేదీన ఆయన కుటుంబ సభ్యులు ఆత్మీయులతో పాటుగా కవులు, సాహితీ వేత్తలతో పాటుగా ఆయన అనుచరులతో పుట్టిన రోజు వేడుకలు జరుగుతాయి. ఈ రెండు ఒక సామాజిక పండుగగా జరుగుతాయి. ఇది ఒక ప్రత్యామ్నాయ సాంస్కృతి నిర్మాణంగా జరుగుతుంది. అయితే ఈ సంవత్సరం జరిగే పుట్టిన రోజు వేడుకలకు ఒక ప్రత్యేకత ఉంది. అదే ఆయన పుట్టిన రోజును కుల నిర్మూలన రోజుగా జరుపుకోవడం. ఆ మహనీయుని గురించి క్లుప్తంగా తెలుసుకుందాం. దళితోద్యమ నిర్మాత, దళిత మహాసభ వ్యవస్థాపకులు, మహా మహోపాధ్యాయ, అభినవ అంబేద్కర్, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు గారు 70 ఏళ్లు పూర్తి చేసుకుని తన జీవితకాలంలో 50 ఏళ్ల ఉద్యమ, సాహిత్య, కవితా పోరాట వ్యక్తిత్వ నిర్మాణంతో కూడిన జీవితాన్ని అందించారు. ఆయన జీవితమే ఒక ఉద్యమం. పోరాటమే జీవితం. పోరాటమే సారస్యం. పోరాటమే కవిత్వం. వారి జీవితమే ఒక పరిశోధన. వారొక సాహిత్య గని. మహా ధీశాలి. ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వ నిధి. జ్ఞాన ప్రపంచాన వెలుగు కిరణం. కులం పునాదులు తవ్వి సమాజం కోసం, ఆత్మ గౌరవం కోసం జీవితాన్ని, దాని సమస్త సంఘర్షణలను, ఆశావహ దృక్పథంతో, అకుంఠిత దీక్షతో, ఆచరణాత్మకంగా నిలిచిన మహోన్నతులు. డాక్టర్ కత్తి పద్మారావు గారు ప్రకృతి ప్రేమికులు. సమాజ ప్రేమికులు. సమూహ చైతన్య కాంక్షితులు. సమానత్వమే మానవ జీవన దర్శనము అని నమ్మి బుద్ధుని మార్గంలో, అంబేద్కర్ యొక్క ఆలోచన విధానంలో నిలువెత్తు పోరాటమై నిలిచినవారు. నిజమైన జీవితంలో సృజన ఉంటుందని మొదట నిన్ను నీవు తెలుసుకోవడమే గొప్ప జ్ఞానమని, ఆత్మవిశ్వాసమే ఈ యుగ సూత్రమని, ఈ దేశం మాది - ఈ యుగం మాది అని నిర్భయంగా ప్రకటిస్తున్న ధిక్కార స్వరం ఆయనది. జీవించటమే అన్నింటికంటే ఘనమైన కార్యమని, మనుషులు అగ్నిజ్వాలలై ఉండాలంటూ సృజనమే జీవన చైతన్యమని, అక్షరమే పునఃసృష్టి ప్రభాతమని, ఈ వాక్యమే సూర్యోదయం అంటూ ప్రేమ ఒక మహోత్సవాల జీవన ప్రవాహంగా తల ఎత్తి బతకటమే ఆత్మగౌరవ నీలి పతాక అని ఆత్మస్థైర్యాన్ని జాతి జనుల గుండెల్లో ప్రోదిచేస్తున్న అక్షర రణం ఆయన. మానవతా తోరణం డాక్టర్ కత్తి పద్మారావు గారు. ఎన్నో విశ్వవిద్యాలయాల్లోనూ, కాలేజీల్లోను, కొన్నివేల గ్రామాల్లోనూ అంబేద్కర్ వాదాన్ని, అంబేద్కర్ కుల నిర్మూలనా వాదాన్ని, బౌద్ధ తాత్విక సిద్ధాంతాలను ప్రచారం చేసిన బోధకులు. కారంచేడు, చుండూరు పోరాటాల్లో జాతీయ అంతర్జాతీయ సాహితీ ఉద్యమానికి, దళిత ఉద్యమానికి ఐకాన్‌గా నిలిచిన లెజెండ్ పర్సనాలిటీ మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు గారు. దళిత జాతి యావత్తు ఆయనను ప్రేమగా ''అన్న'' అని పిలుచుకుంటారు. ఆచరణాత్మకంగా కుటుంబంలో కులాంతర వివాహాలను నిర్వహించిన ఉద్యమ శిల్పి. ఆయన జీవిత ఆచరణలో కులం మతం లేదని, మనుషులు మనుషులకే పుడతారు గాని దేవుళ్లకు, కులాలకు, మతాలకు పుట్టరని శాస్త్రీయ దృక్పథంతో జీవిస్తున్న ప్రముఖ హేతువాద ఉద్యమ సిద్ధాంతకర్త వారు. దళితుల వివక్షతను, అంటరానితనాన్ని, అణచివేతల్ని, అవమానాలను ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వంతో పోరాటం చేసి 1989 ఎస్సి ఎస్టి ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ చట్టాన్ని సాధించిన సామాజిక రాజకీయ యోధులు డా॥ కత్తి పద్మారావు గారు. సంస్కృతాంధ్ర భాషల్లో అపారమైన పాండిత్యం సంపాదించి వేదాలు, ఉపనిషత్తులు, అరణ్యకాలు, బ్రాహ్మణాలు, దర్శనాలు, కావ్యాలు, ప్రబంధాలు, నాటకాలు, శతకాలు అన్నీ చదివి హేతువాద దృక్పథంతో వాటిని పరిశీలించి అంబేద్కర్ ఆలోచన క్రమంలో పుస్తక రచనను, పరిశోధిత గ్రంథ రచనను, ఉపన్యాసాలను భారతదేశమంతా ఇచ్చి, ప్రత్యర్థులను నిలువరించిన పండితుడు. ప్రత్యామ్నాయ భావజాలాన్ని బోధించి 50 ఏళ్లుగా విస్తృతంగా ప్రచారం చేసిన కత్తి పద్మారావు గారి సాహిత్య కృషి, పాండిత్య ప్రకర్ష విశేషమైనది. చిలకలూరిపేట మహాసభలో మహాపండిత బిరుదు ప్రధానం చేయడం జరిగింది. మహాకవిగా డాక్టర్ కత్తి పద్మారావు గారు చిన్నతనం నుండి కవితాభ్యాసంతో దళిత జీవన దృక్పథంతో అనేక రచనలను అందించడం జరిగింది. జన గీతం, విముక్తి గీతం, దేశం డైరీ, కులం పునాదులు, జైలు గంటలు, నల్ల కలువ, నీలి కేక, కట్టెలమోపు, భూమి భాష, ఆత్మగౌరవ స్వరం, ఈ యుగం మాది, మనిషే మహాకావ్యం వంటి అనేక దళిత రచనలను, ఉద్యమ కవిత్వాన్ని శిల్పవంతంగా, తాత్వికంగా, మానవతా సామాజిక భావనా చైతన్యంతో అందించారు. ఉద్యమ కవిత్వంగా సమాజంలో నూతన విప్లవానికి దళిత సాహిత్య సృష్టిని చేశారు. ఈ సాహితీ ప్రయాణంలో అనేక అవార్డులు, బిరుదులు ఆయనను వరించాయి. మహాకవి, మహా మహోపాధ్యాయ, మహా పండిత వంటి బిరుదులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఇస్తున్న వైయస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ వంటి అత్యుత్తమ పురస్కారాలను ఎన్నో అందుకున్నారు. మరి ముఖ్యంగా హైద్రాబాద్ రవీంద్ర భారతిలో మహాకవి బిరుదును కవులు, సాహితీవేత్తలు అందరూ కలిసి ప్రదానం చేసి ఈ యుగం ఆయనదిగా ప్రకటించారు. భారతదేశంలో అత్యున్నతమైన మహోపన్యాసకుల్లో డాక్టర్ కత్తి పద్మారావు గారు ప్రథమ శ్రేణి ఉపన్యాసకులు. డాక్టర్ కత్తి పద్మారావు గారి కవిత్వాన్ని గూర్చి బి.ఎస్.రాములు గారు మాట్లాడుతూ దార్శనికుడిగా, యుగవైతాళికుడిగా, మహాకవిగా డాక్టర్ కత్తి పద్మారావు గారు ప్రపంచ సాహిత్యానికి ఒక గొప్ప చేర్పు అన్నారు. తెలుగు సాహిత్యంలో ఐదు శతాబ్దాలుగా ఒక లెజెండ్‌గా నిలిచిన వారు డాక్టర్ కత్తి పద్మారావు గారు. కోట్లాది ప్రజలకు మార్గదర్శకులు. వేలాది కవులకు స్ఫూర్తి. వీరి ప్రభావం పడని దళిత కవులు లేరంటే అది అతిశయోక్తి కాదు. ఒక సూర్యుండు సమస్త జీవులకు తానొక్కడే తోచు విధంబున డాక్టర్ కత్తి పద్మారావు గారు సాహిత్య సామాజిక ఉద్యమాల్లో, సామాజిక పరిణామాల్ని మలుపు తిప్పిన నాయకుడుగా, నూత్న యుగ వైతాళికుడిగా, దార్శనికునిగా దర్శనమిస్తారు. దళిత కవిత్వంలో వస్తు విస్తృతికి వారి కవిత్వం ఒక మార్గం. డాక్టర్ కత్తి పద్మారావు గారు సమాజాన్ని, మానవీయ విలువలను, ప్రకృతిని ప్రేమిస్తారు. ప్రకృతి వర్ణనలో కత్తి పద్మారావు గారు చాలామంది కవులను అధిగమించారు. అధ్యయనం, పరిశీలన, అనుభవాల కారణంగానే నూతన అనుసృజన సాధ్యపడింది. వాల్మీకి, కాళిదాసు మొదలుకొని ఖలీల్ జిబ్రాన్, షెల్లీ, కీట్స్, వార్డ్స్ వర్త్, మిల్టన్ తదితరుల ప్రకృతి వర్ణనలను అధిగమించి ఆధునిక మానవునిలో ప్రకృతి స్పృహను, చైతన్యాన్ని నూతనంగా నింపుతారు. స్వాతంత్ర్య అనంతరం ఆధునిక భారతీయ సామాజిక తత్త్వవేత్తల్లో ఒకరైన డాక్టర్ కత్తి పద్మారావు గారు నూతన సహస్రాబ్ది కోసం అందించిన "అంబేద్కర్ జీవిత చరిత్ర", "సాంఘిక విప్లవ మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్", "అంబేద్కర్ తత్త్వశాస్త్రం, డార్విన్-బుద్ధుడు-అంబేద్కర్", "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్-బెట్రాండ్ రస్సెల్-విలియం వార్డ్స్ వర్త్", ''బ్రాహ్మణవాదంపై అంబేద్కర్ తిరుగుబాటు'', ''ఆధునిక భారతం - అంబేద్కర్ చూపు'', ''బౌద్ధ దర్శనం'', "చార్వాక దర్శనం" వంటి అనేక గ్రంథాలు ప్రత్యామ్నాయ సాంస్కృతిక విప్లవానికి ఊపిరిగా ఉన్నాయి. వీరు నిరంతర అధ్యయనశీలురు. వీరి వ్యక్తిత్వంలో ప్రధానమైనవి అధ్యయనం - అవగాహన - పరిశోధన - విశ్లేషణ - తాత్వికచింతన - మానవ పరిణామ శాస్త్ర పరిశోధన - సామాజిక, ఆర్థిక,రాజకీయ, మానసిక శాస్త్రాల విశ్లేషణలు ముఖ్యమైనవి. ఆయన రచనలతో, సిద్ధాంత గ్రంథాలతో నిరంతరం కృషి సల్పుతుంటారు. వీరు జ్ఞాన సముద్రులు. సాంఖ్య దర్శన అధ్యయనశీలురు. ఆధునిక కణాదులు. వైశేషిక న్యాయ దర్శన పరిశీలకులు. ప్రపంచ జ్ఞాన అన్వేషణ కర్త. తన జ్ఞాన సంపదతో బహుముఖంగా రచనలు నిరంతరం సాగిస్తున్న చరిత్రకారులు. మతోన్మాదంపై తిరుగుబాటు చేసిన హేతువాద దార్శనికులు. పోరాట వీరుడు : ప్రకాశం జిల్లా కారంచేడు, గుంటూరు జిల్లా చుండూరు, పశ్చిమగోదావరి జిల్లా పిప్పర, విశాఖపట్నం జిల్లా కొత్తకోట, శ్రీకాకుళం జిల్లా కొత్తూరు, గుంటూరు జిల్లా నీరుకొండ, చిత్తూరు జిల్లా బండ్లపల్లి, ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం, శ్రీకాకుళం జిల్లా లక్ష్మీపేట, గుంటూరు జిల్లా కొల్లిపర, గుంటూరు జిల్లా శివలూరు, కృష్ణాజిల్లా విజయవాడ, కంచికచర్ల, నెల్లూరు జిల్లా, తూర్పుగోదావరి జిల్లా ఇలా అనేక జిల్లాలలో అనేక పోరాటాలు నిర్మించి, ఉద్యమాలు నిర్వహించి అనేక సందర్భాల్లో జైళ్లకు వెళ్లి, ఆ ఉద్యమ రూపాల్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లి ఎక్కడా ఒక్క సెంటు భూమిని కూడా ఆశించకుండా, నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మహోన్నత నాయకుడు. ఈ పోరాటాల్లో రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం సెంట్రల్ జైళ్ళల్లో ఉండి కుటుంబాన్ని, ఉద్యోగాన్ని కోల్పోయి త్యాగపూరితమైన చరిత్రను లిఖించి ఈనాటి ఉద్యమకారులకు దిక్సూచిగా నిలబడిన సాహస వీరుడు డాక్టర్ కత్తి పద్మారావు గారు.

**ఇటువంటి మహానీయుని ఆశయాలతో నేటి యువత నడవాలని కులనిర్మూలనా దిశగా**



**నడవాలని ఆశిద్దాం.....**

**దళిత శ్రీశ్రీ**
**గడ్డం విజయ రావు**
**99512 99937**

## గోదావరి కృష్ణ కో ఆపరేటివ్ బ్యాంక్ వినియోగదారులకు సంక్షేమం అందించడమే మా ఆశయం

### మేడరీ జీవన్ గోదావరి కృష్ణా కో ఆపరేటివ్ ఛైర్మన్ డైరెక్టర్



ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ, :గోదావరి కృష్ణా కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థ) అజిత్ సింగ్ నగర్ బ్రాంచి నందు ఏర్పాటు చేసిన ఆత్మయ సమావేశంలో సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మేడూరి జీవన్ మాట్లాడుతూ తమ సొసైటీలో డిపాజిట్లకు, అత్యధిక వడ్డీతో పాటు చిన్న ,మధ్య తరహా వ్యాపారులకు తక్కువ వడ్డీతో కూడిన ఋణాలు అందించటమే లక్ష్యంగా సంస్థను స్థాపించినట్లు ఆయన తెలిపారు. సంస్థ నందు బంగారముపై ఋణాలు మోర్టిగాజ్ ఋణాలతో పాటు లాకర్ సదుపాయం అందిస్తున్నారని తెలిపారు. చిన్న మరియు మధ్యతరహా బివ్యాపారులు కాల్ మనీ బారిన పడకుండా వారి యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలనే ముఖ్య ఉద్దేశంతో సంస్థను స్థాపించినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పది బ్రాంచిలు ఉన్నయన్నారు ఈ సొసైటీ త్వరలో మండలానికో బ్రాంచి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బ్రాంచిలలో వెయ్యి మందికి ఉపాధికల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి-కృష్ణ కో ఆపరేటివ్ సోసైటి హె ఆర్ హరేంద్ర, పవన్ ,శివరామకృష్ణ, సత్యనారాయణ, సురేష్, సాయి కీర్తి పాల్గొన్నారు.

## కేశినేని శివనాథ్ చిన్ని సారధ్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు



ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్ చిట్టినగర్ సెంటర్ మోతి మసీదు షాది ఖానా ఈద్గా గ్రౌండ్లో 27 తేదీన ఉదయం 9 గంటల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాద్ చిన్ని సారధ్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు జరుగును. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ 48వ డివిజన్లో స్థానిక ప్రజలందరూ వచ్చి కంటి పరీక్షలు దంత పరీక్షలు గుండె పరీక్షలు జనరల్ పరీక్షలు బీపీ షుగరు జలుబు దగ్గు మరికొన్ని ఇతర పరీక్షలు ఉచితంగా చూపించగలరని తెలుగుదేశం పార్టీ నాయకుడు 48వ డివిజన్ అధ్యక్షుడు పేరా బత్తుల రమణ తోపాటు. పిల్ల అచ్చితరావు..స్వరంగం కొండపై భాగం మరియు. సాదు జాన్ వీధి. పోతిన అచ్చమ్మ వీధి. కటికలు మస్తాన్ వీధిలో. ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలకు పాంప్లెట్స్ ఇచ్చి ఈ ఉచిత మెడికల్ క్యాంపులో ప్రజలందరూవినియోగించుకోవాలని. టిడిపి నాయకులు కోరారు.

## పోటీలలో బహుమతులు సాధించిన శ్రీ గౌతమ్ విద్యార్థులను, అభినందిస్తున్న స్కూల్ డైరెక్టరు సూర్యారావు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి:విజయవాడ పశ్చిమ వన్ టౌన్ చిట్టినగర్ ప్రాంతంలో ఉన్నటువంటి. శ్రీ గౌతమ్ హై స్కూల్ లో నృత్యము మరియు చదరంగం పోటీలలో బహుమతులు సాధించిన శ్రీ గౌతమ్ విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ ఆవరణలో స్కూల్ డైరెక్టరు సూర్యారావు ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది ఈ నెల 22,23 న హనుమంతరాయ గ్రంధాలయం గాంధీ నగరంలో నృత్య నీరాజనం సాంస్కృతిక వేడుకలలో పాల్గొనిన పి. నీలిమ 10వ తరగతి, పి. లక్ష్మి కనక దుర్గ సై 7వ తరగతి, నృత్యములో అద్భుతమైన ప్రదర్శన చేసి ప్రశంసా పత్రము మరియు జ్ఞాపికలు కైవసం చేసుకునిరి ఈ కార్యక్రమంలో నాట్య తరం గణి ఇన్స్టిట్యూట్ గురువు అయిన మలిశెట్టి అనూషనాయుడుని కూడా అభినందిచిరి. ఇటీవల నెల్లూరులో చదరంగ పోటీలు మస్తానయ్య చెస్ వరల్డ్ ఫీడ్ రేపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో శ్రీ గౌతమ్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న దుర్గాప్రసాద్ పది రౌండ్స్ లో 5పాయింట్లు సాధించి ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలు, పుష్ప గుచ్చములు ఇచ్చి అభినాంచిరి. చెస్ మాస్టర్ రామకృష్ణను కూడా అభినందించిరి. ఈ కార్యక్రమంలోను స్కూల్ ప్రిన్సిపాల్ తులసి పర్యవేక్షించి పిల్లలను అభినందించిరి. అనంతరం శ్రీ గౌతమ్ డైరెక్టర్ మాట్లాడుతూ శ్రీ గౌతమ్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కరాటే,డాన్స్,చదరంగం, కబాడి వంటి ఇండోర్, ఔట్డోర్ గమెలను ప్రోత్సహిస్తున్నాము అని తెలియజేశారు ఈ కార్యక్రమములోవిద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలపై కేంద్ర విద్యా శాఖ మంత్రికి ఏ బి ఆర్ ఎస్ యం వినతి



ప్రజాపాలన ప్రతినిధి: అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ జాతీయ ప్రతినిధి బృందం 24.7.23 న గౌరవ కేంద్రీయ విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారిని ఢిల్లీ లోని వారి కార్యాలయం లో కలిసి దేశ వ్యాప్తంగా జాతీయ విద్యా విధానం అమలు వేగవంతం కొరకు చర్యలు తీసుకోవాలని , పాఠశాలలు, కళాశాలలు మరియు యూనివర్సిటీలు స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏ.బీ ఆర్ ఎస్ ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి శివానంద్ శిందన్ ఖేరా , జాతీయ సంఘటన మంత్రి మహేంద్ర కపూర్, జాతీయ సహ సంఘటన మంత్రి గుంత లక్ష్మణ్, జాతీయ సెకండరీ వింగ్ ప్రభారి పాలేటి వెంకట్రావు, జాతీయ ప్రతినిధులు నారాయణ లాల్ గుప్తా, సంజయ్ రౌత్, గీతా బట్ తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్న సురక్షా ప్రోగ్రాం"



ప్రజాపాలన ప్రతినిధి: నందిగామ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన "జగనన్న సురక్షా ప్రోగ్రాం" నకు సంభదించి నందిగామ పురపాలకసంఘ పరిధిలోని 10వ సచివాలయము నందు మునిసిపల్ కమిషనర్ జయరాం ఆద్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు ఏర్పాటు చేయుట జరిగినది. ఈ సందర్భంగా సామాన్యుని ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు దరి చేరాయి. పేదల బాగోగులతో పాటు అన్ని రకాల పథకాలను అడిగి మరీ అందించే బాధ్యత ప్రభుత్వానిది అని, అర్హులై ఉండి సంక్షేమ పథకాలకు ఎందుకు దూరమయ్యారో తెలుసుకొని అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఇంటి వద్దకు చేర్చే "జగనన్న సురక్ష" కార్యక్రమం చేపట్టం జరిగినది తెలిపారు. ఆదాయ, జనన, మరణ, వివాహ సహా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఈ కార్యక్రమం ద్వారా జారీ చేయటం జరుగుతుంది అని తెలిపారు. అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులు అర్జీ దాఖలు చేసుకోవాలని సూచించారు. సదరు సచివాలయ పరిధిలోని ప్రజలు నమోదు చేసిన 1450 సర్వీసులకు గాను 1290 సర్టిఫికెట్స్ లబ్ధిదారులకు కౌన్సిలర్ల చేతులమీదుగా పంపిణి చేయుట జరిగినది. సదరు జగనన్న సురక్షా క్యాంపు నందు మార్కెట్ యార్డు చైర్మన్ మహమ్మద్ మస్తాన్ కౌన్సిలర్లు బాపట్ల సాంబయ్య బండారు గంగమ్మ మరియమ్మ పాకలపాటి కిరణ్ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, టౌన్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



ప్రజాపాలన ప్రతినిధి: వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో అమెరికాలో సాఫ్ట్ వేర్ కంపెల్లో పని చేస్తున్న రాయన్ రూప దంపతుల కుమారుడు రిహాన్ జన్మదినం పురస్కరించుకొని. స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ లయన్ డా, ఆకుల రమేష్ మంజుల దంపతులు గత రెండు సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో పనిచేస్తున్న సభ్యుడు ఎండి దస్తగిరి కి 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. కిడ్నీ బాధితులు తమ చావు తన దగ్గర్లో ఉన్నది అని కూడా తెలిసి ప్రతిరోజు తనజీవితం తో పోరాటం చేస్తూ, ఎలాంటి ఉపాధి లేక ఏదైనా పనిచేసి కుటుంబాన్ని పోషించుకుందాం అనుకున్న వారికి ఓపిక లేక నిరాశతో ఎదురుచూస్తున్న కిడ్నీ బాధితునికీ తన వంతు సహాయంగా స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో లయన్ డాక్టర్ ఆకుల రమేష్ మంజుల అమెరికాలో ఉంటున్న తన తమ్ముడు రాయన్ రూప దంపతుల కుమారుడు రిహాన్ జన్మదినం పురస్కరించుకొని కిడ్నీ బాధితులకి సహాయం అందించడం ఆనందంగా ఉందన్నారు వారికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు. ప్రతి ఒక్కరు కిడ్నీ బాధిత కుటుంబాలకు మన వంతు సహాయం అందించాలని వారికి అవసరమయ్యే నిత్యవసర సరుకులు బియ్యం తో పాటు ఆర్థికంగా ఆదుకోవాలని. కిడ్నీ బాధితులకు మనం ఉన్నామని ధైర్యనిద్దాం అని. మనం చేసే సహాయం వారి కుటుంబానికి వెలుగునిచ్చిన వాళ్లమవుతాం అని అన్నారు. ప్రతి ఒక్కరు వాళ్ళింట్లో జరిగే కార్యక్రమాలను పురస్కరించుకొని కిడ్నీ బాధితులకు సహాయం అందించాలని.డా, సురభి శ్రీధర్ కోరారు

## సీనియర్ సిటీజన్స్‌ను గౌరవించటంలో రైల్వే విభాగం విఫలం



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో నున్న సీనియర్ సిటీజన్స్ ను గౌరవించటంలో రైల్వే విభాగం విఫలమౌతుందని అఖిలభారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రమహిళాప్రచారకమిటీ కన్వీనర్, సంఘసేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి అన్నారు. మంగళవారం ఈ విషయం ఆమె మీడియాకు తెలిపారు. కేంద్రప్రభుత్వంలోనున్నరైల్వే విభాగం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వందేబారత్ వంటి ప్రత్యేక రైళ్లలో దేశ పౌరులు (సీనియర్ సిటీజేన్స్)కి ప్రయాణ బడలికల్లో టిక్కెట్ లపై రాయితీలు ఇవ్వకపోవడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తపరిచారు.దేశ ప్రజలపై వివిధ రకాల పన్నులు బాదుతున్న కేంద్రప్రభుత్వం రైళ్లలో రాయితీలు ఎందుకు కల్పించటం లేదని ట్వీట్టర్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ గారిని ప్రశ్నించి నట్లు ఆమె తెలిపారు.దేశ ప్రజలు యవ్వనంలో ఉన్నప్పుడు వారినుంచి ఆదాయపు,వృత్తి ఇతర జి.ఎస్.టి పన్నులు వసూలు చేసి,వృద్ధులైన తరువాత వారు తీర్ధ యాత్రలు చేయటానికి ఛార్జీలపై కనీస రాయితీలు ఇవ్వకపోవడం పట్ల ఆమె విచారం వ్యక్తపరిచారు.ప్రపంచంలో అబివృద్ధి చెందిన దేశాలన్నీ వారి పౌరులప్రయోజనాల కోసం అహర్నిశలుగా కృషి చేస్తుంటే,మన దేశంలో మాత్రం ప్రజల కంటే బడా పారిశ్రామిక వేత్తలకె అధిక ప్రాధాన్యత ని స్తున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. దేశంలో అత్యధికశాతం నివసిస్తున్న బీసీ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఆహార,విద్యా,వైద్య పరికరాలపై పన్నులు రద్దు చేయాలని డాక్టర్ గుణవతి కోరారు.

## వర్షంలో కూడా దగ్గరుండి పనులు జరిపిస్తున్న కార్పొరేటర్ అప్పాజీ




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి:విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీరావు మంగళవారం నాడు పంజా సెంటర్లో నూతన సిసి రోడ్లు పనులు జరుగుతున్న సమయంలో స్థానిక కార్పొరేటర్ వర్షంలో కూడా దగ్గరుండి రోడ్లు పని త్వరగా జరిగే విధంగా పనిచేస్తున్నారు. నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి పంజా సెంటర్ వరకు నూతన రోడ్లు త్వరగా పూర్తయితే స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా కార్పొరేషన్ అధికారులు కాంట్రాక్టర్ తో త్వరగా పనులు పూర్తిచేసే విధంగా పనులు జరగాలని అన్నారు. .ప్రతిరోజు తన డివిజన్లోజరుగుతున్నటువంటి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కార్పొరేటర్ మహాదేవ్ అప్పాజీ రావు

## తన వద్దకు వచ్చినసమస్యను తక్షణం పరిష్కరించిన ఎమ్మెల్యే వెల్లంపల్లి



అంతరాత్మ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ. పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 26/07/2023 బుధవారం నాడు. ఉదయం: 5 గంటలకు, గొల్లపాలెం గట్టు 50వ డివిజన్ కొండ పైన కొండ్రు వారి వీధి డోర్ నంబరు: 6-13/3-24, తాడి రాఘవమ్మ ఇంటి వద్ద సైడ్ వాల్ కూలి ప్రమాదకరంగా ఉందని సిపిఐ నాయకుడు తాడి పైడియ్య తెలియచేయటముతో. ఆ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు దృష్టి కి తీసుకు వెళ్లగా. వెంటనే స్పందించి. ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇంటి వారికి ఖాళీ చేయాలని సూచించారు. కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు చేశారు. వర్షం ప్రభావం వల్ల పశ్చిమ నియోజకవర్గం ఇటువంటి సంఘటనలు జరిగిన తమ దృష్టికి తీసుకు రాగలరని అన్నారు తక్షణ సమస్యను పరిష్కరించే విధంగా కృషీ చేస్తామని తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో50 వ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇంచార్జి విజయ... డివిజన్ నాయకులు.బంక శివ.. బంక శ్యాముండేశ్వరి.. స్థానికులు కార్పొరేషన్ అధికారులు ఉన్నారు.

## బిల్వోలు సర్వేలో బి.ఎల్.ఏలకు సమాచారం ఇవ్వండి: కమిషనర్ హరిత ఐఏఎస్




తిరుపతి :ఓటర్ల సర్వేకి వెల్లేటప్పుడు బూత్ లెవల్ ఆఫీసర్స్(బి.ఎల్.ఓ) తమ వెంట గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల తరుపున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్స్(బి.ఎల్.ఏ) లకు సమాచారం ఇచ్చి తమతో తీసుకెల్ల వచ్చని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి నియోజకవర్గంకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం తిరుపతి నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టి ప్రతినిధులు మాట్లాడుతూ తమ పార్టీ తరుపున పంపించిన బి.ఎల్.ఏలకు కొన్ని ప్రాంతాల్లో సర్వేకు వెల్లేటప్పుడు, సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలపడంతో స్పందించిన కమిషనర్ బి.ఎల్.ఏలకు, సూపర్ వైజర్లకు ఆదేశాలు జారీ చేస్తూ తిరుపతి నియోజకవర్గంలో ఇంటింటికి జరిగే ఓటర్ల సర్వేకు వెల్లెటప్పుడు, ఇప్పటికే వై.సి.పి, టిడిపిల తరుపున రెకమెండ్ చేసిన బి.ఎల్.ఏలకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటింటికి వెల్లి ఆ ఇంట్లో వారి ఓటర్ల వివరాలను, మన దగ్గరున్న ఓటర్ల లిస్ట్ తో సరి చూసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ఆ ఇంట్లో వుంటె, వారిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. అదే ఇంట్లో ఓటరుగా వుండి మృతి చెంది వుంటె, ఆ ఇంట్లోని వారి కుటుంబికుల నుండి ఫామ్ ధరఖాస్తూ చేయించి, మృతి చెందిన ఓటరుని తొలగించాలన్నారు. ఓటర్ల నమోదులో గాని, తీసి వేయడంలో గాని చట్టబద్దత పాటించాలని, ఏవైన తప్పులు జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలకు గురి కావల్సి వస్తుందని కమిషనర్ హరిత ఐఏఎస్ హెచ్చరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ మీరు రెకమెండ్ చేసిన బి.ఎల్.ఏలకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన పోటో ఐ.డిని క్రియేట్ చేసి పంపించాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, తిరుపతి నియోజకవర్గం ఏ.ఇ.ఆర్వోలు అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ జీవన్ పాల్గొన్నారు.


**ఫారం నెం. ఐఎన్‌సి-26**

[రూల్ 30 కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 ప్రకారం]

**కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసును ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి వార్తాపత్రికలో ప్రకటన ప్రచురించబడుతుంది**

కేంద్ర ప్రభుత్వం ముందు, సౌత్‌ఈస్ట్రీజియన్, హైదరాబాద్.

**కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోనిరూల్ 30లోనిసబ్-రూల్ (5) క్లాజ్ (a) విషయంలో**

మరియు

M/s విషయంలో NCS సీపోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 504, 5వఅంతస్తు, R.K.టవర్స్, కృష్ణగార్డెన్స్ స్ట్రీట్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530020 ఇండియాలో రిజిస్టర్డ్ ఆఫీస్‌ని కలిగి ఉంది.

.................... పిటిషనర్

జూలై 08వ తేదీ శనివారం జరిగిన అదనపు అసాధారణ సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పును ధృవీకరించాలని కోరుతూ కంపెనీ చట్టం, 2013లోని సెక్షన్ 13 కింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయాలని కంపెనీ ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది.

కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్ యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఆసక్తిని ప్రభావితం చేసే అవకాశం ఉన్న ఏవ్యక్తి అయినా MCA-21 పోర్టల్ (www.mca.gov.in)లో పెట్టుబడిదారులకు కంప్లైంట్ ఫారం లేదా డెలివరీ చేయడానికి కారణాన్ని సమర్పించడం ద్వారా లేదా అతని/ ఆమె అభ్యంతరాలను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపవచ్చు. లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణా, భారతదేశం, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు రోజులలోపు దరఖాస్తుదారు కంపెనీకి దాని నమోదిత కార్యాలయంలో క్రింద పేర్కొన్న చిరునామాలో నకలు:

**NCS సీపోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,**

నమోదిత కార్యాలయం: ఫ్లాట్ నెం.504, 5వఅంతస్తు, R.K.టవర్స్, కృష్ణగార్డెన్స్ వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530020, భారతదేశం

కోసం, NCS సీపోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం

**హిమబిందు నారాయణం**

తేదీ : 27 జూలై, 2023 డైరెక్టర్

స్థలం : విశాఖపట్నం DIN: 03596814

## తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయాన్ని శాసనసభ్యులు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం ప రిశీలించారుగత. వారంరోజులుగా కురుస్తున్న వర్షా లకు పైకప్పు నుంచి నీరు రావడంతో ఇటీవల కా ర్యా లయానికి నిర్వహించిన మరమ్మత్తు పనులపై కాంట్రా క్టర్ ను ఎమ్మెల్యే వివరణ కోరారు. అసంపూర్తిగా మి గిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చే యాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు తదుపరి ఇటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా మరమ్మత్తు పనులను పర్యవేక్షించాలని అధికారులకు సూచించా రు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవీంద్ర, ఏఈ ఫణి శ్రీనివా స్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు

## ఘనంగా 7 రోజు మొహరం వేడుకలు



కారంపూడి..జులై26..ప్రజాపాలన.. ప్రతినిధి: పట్టణంలోని మాచర్ల రోడ్ లోని పెద్ద పీర్ల చావడి వద్ద మరియు వినుకొండ రోడ్ లోని చిన్న పీర్ల చావిడి వద్ద ఘనంగా 7వ రోజు ఉత్సవములు రాత్రి ఘనంగా జరిగాయి అనంతరం పీర్లను ఊరేగింపుగా వచ్చి అగ్నిగుండంలో వెళ్తూ 7వ రోజు పీర్ల పండగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముస్లిం యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో పేదలకు భరోసా: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : జగనన్న సురక్ష కార్యక్రమంతో పేద ప్రజలకు భరోసా లభిస్తోందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 64 వ డివిజన్ కండ్రికలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు తో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 87 శాతం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మల్లాది విష్ణు తెలిపారు. అన్ని అర్హతలు ఉండి ధ్రువీకరణ పత్రాలు లేక, సాంకేతిక కారణాల వల్ల పథకాలకు దూరమైన వారికి జగనన్న సురక్ష ద్వారా మేలు చేకూర్చడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి సమావేశాలంటూ అర్జీలు తీసుకుని వాటన్నింటినీ తీసుకెళ్లి స్టోర్ రూంలలో పడవేసిందని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వంలో జనన, మరణ, కుల, ఆదాయ, మ్యారేజీ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సహా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉ చితంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. సెంట్రల్ నియోజకవర్గంలో అత్యధికంగా అర్జీలు అందిన డివిజన్లలో కండ్రిక కూడా ఒకటని మల్లాది విష్ణు అన్నారు. 64వ డివిజన్లో 1,300 మందికి కుల(371 ఎస్సీ, 60 ఎస్టీ., 433 బీసీ, 133 ఓసీ, 136 మైనార్టీ, తూర్పు కాపు 167)., 1,096 మందికి ఆదాయ., 20 మందికి బియ్యం కార్డులతో పాటు వివిధ రకాల సేవల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 2,516 సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు రూ. 3.50 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కండ్రిక నుంచి పాతపాడు వరకు 3 కి.మీ. మేర రహదారి నిర్మాణానికి అనుమతులు రాగా.. త్వరలోనే టెండర్లను ఆహ్వానించి పనులు ప్రారంభిస్తామని మల్లాది విష్ణు తెలిపారు. అలాగే కండ్రిక నుంచి ఉడా కాలనీకి కూడా రహదారి మంజూరైందని తెలియజేశారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ఉన్న ముఖ్యమంత్రితోనే ఇదంతా సాధ్యమవుతోందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఓయూసీడీ శకుంతల, ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, వైసీపీ డివిజన్ కోఆర్డినేటర్ ఎస్.కె. ఇస్మాయిల్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మచిలీపట్నం జూలై 26: ప్రజాపాలన :జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ నెంబరు 08672 222251 ఏర్పాటుచేశామన్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి వివరాలు తెలియపరచాలని ఆమె కోరారు.

## లక్ష్మయ్య వాగుపై వంతెనకు శంకుస్థాపన చేశారు... పనులు చేపట్టడం మరిచారు



కంచికచర్ల జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: మండలం పరిధిలోని చెవిటికల్లు గ్రామం వద్ద లక్ష్మయ్య వాగుకు భారీగా వరదనీరు చేరింది. వాగు పొంగి ప్రవహించ టంతో చెవిటికల్లు వద్ద రోడ్డు పై నాలుగు అడుగుల మేర నీరు ప్రవహించింది. దీంతో గ్రామం నుండి కంచి కచర్ల వైపు రాకపోకలు నిలిచిపోయాయి.ఏ చిన్నపా టి వర్షం కురిసినా తరచూ లక్ష్మయ్య వాగుకు వరద నీరు చేరుతుంది. కొన్నేళ్ళుగా ఈ వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చే స్తున్నారు. దానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని నెలలకు స్పం దించి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహ నరావు ఎట్టకేలకు మే నెల 8వ తారీఖున అంగరంగ వైభవంగా శంకుస్థాపన చేశారు.త్వరలోనే పనులను ప్రారంభించడం జరుగుతుందని ఆరోజు తెలియజే శా రు. గ్రామ ప్రజలు కళ్ళు తుడవడానికి పనులు ప్రారం భిస్తున్నట్లు సామగ్రిని తీసుకు వచ్చి కొన్ని రోజులు ఉంచి మరల తట్ట బుట్ట చదురుకొని పోవడంపై ప్ర జ ల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనీ సం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పట్టించుకొనే నాథు డే లేకుండా పోయింది. ఆది ఒక్కరికీ ఇద్దరికీ ఉపయో గపడేది అయితే ప్రక్కన పెట్టవచ్చు కాని ఒక గ్రామ ప్ర జలందరికీ ఉపయోగపడే పనులు చేపట్టక పోవడాని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. అసలే కృష్ణ నది ఒడ్డున ఉన్న చెవిటికల్లు వర్షానికి గాని,పై నుండి వచ్చే వరదలకు గాని, ప్రాజెక్టు ద్వారా విడుదల అయ్యే నీటి ప్రవాహానికి గాని ఆ గ్రామాన్ని చుట్టూ ముడితే ఆ గ్రా మంలో ప్రజలు బయటకు రావడానికి ఏమాత్రం అవ కాశం లేదు, అని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చే శారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమగో డు ఎవరూ వినిపించుకోవటం లేదని గ్రామస్థులు వి మర్శిస్తున్నారు. క్రితం భారీ వర్షాలు కురిసిన సమ యంలో ఈ వాగుకు భారీగా వరదనీరు వచ్చిన సమ యంలో రోడ్డు దాటుతూ ప్రమాదవశాత్తు వాగులో ప డి 10 ఏళ్ల చిన్నారి మృతి చెందిన విషయం తెలిసిం దే. అప్పట్లో వాగును పరిశీలించిన మంత్రులు కొడాలి నాని పేర్ని నాని, పి అనీల్ కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అ ప్పటి కలెక్టర్ ఇంతియాజ్, ఈ వాగుపై బ్రిడ్జి నిర్మాణా నికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్ప టి వరకు ఏ చిన్నపాటి వర్షం కురిసినా లక్ష్మయ్య వా గుకు వరదనీరు వచ్చి రోడ్డు పై ప్రవహించి తరచూ రా కపోకలకు అంతరాయం కలుగుతూనే ఉంది. కాని ఈ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలే దని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారినా జుజ్జూరు రోడ్డు



కంచికచర్ల జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి.గత వారం రోజులుగా కురిస్తున్న వర్షానికి స్థానిక జుజ్జూరు రోడ్డు లో వర్షం నీరు తో చెరువు ను తలపించిదే విధంగా త యారైంది. నెహ్రూ సెంటర్ నుండి భావనా సెంటర్ వర కు ప్రయణించలంటే నరకానికి దారి వెతుక్కుంటమే నని, ఈ దారిలో ప్రయణించలంటే ప్రాణాలు ఆరిచేత పట్టుకొని ప్రయణించవలస్సిందే, ఈ రోడ్డు లో వెూకా ళ్ళ లోతు గుంటల్లో వాహనదారులు ప్రయాణం ప్రమా దాలకు కేంద్ర బిందువుగా ఏర్పడి, కొంతమంది వ్యక్తు లకు కాళ్ళు చేతులు ఇరిగినవారు మరి కొందరికి దె బ్బలు తలిగినవారు ఎంతోమంది ఉన్నారు. కంచికచ ర్ల ఉరి బయట వరకు రోడ్డు చేసినవారు ఊరులో రో డ్డు ఆపడానికి గల కారణాలు ఏమిటని ప్రజలు చ ర్చించుకుంటున్నారు. కంచికచర్ల పెద్దాపురం వరకు రోడ్డు నిర్మాణానికి 18 కోట్లు నిధులు మంజూరు చే యడం 2021 లో అప్పటి ఆర్ అండ్ బి మంత్రి తో కలిసి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగ న్మోహనరావు నెహ్రూ సెంటర్ లో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొంతకాలానికి పెద్దా పురం నుండి రోడ్డు మొదలు పెట్టి కంచికచర్ల అక్షర కాలేజీ వరకు రోడ్డు పూర్తి అయ్యింది. సరిగ్గా అప్పుడే కంచికచర్ల గ్రహణం పట్టింది, ఏమైందో ఏమో కానీ కం చికచర్ల ప్రజలపై కక్ష్య కట్టినట్లుగా మీ చావు మీరు చా వండి అంటు పెద్ద పెద్ద గుంతల్లో తిరిగే మహాభాగ్యని ఇచ్చినారు. కంచికచర్ల నడ్డి బోడ్డున్న నెహ్రూ సెంటర్ నుండి భావనా సెంటర్ వరకు ఉన్న గుంతలు వల్ల ప్ర యాణికులను ఎక్కించుకుని ప్రయాణించడం ప్రమా దకరంగా ఉందని ఆటోడ్రైవర్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.పిల్లలను స్కూల్ కి బైక్ పై తీసుకు పోవ డానికి భయపడుతున్న తల్లిదండ్రులు, తమ భార్య పిల్లలను, బైక్ పై తీసుకు వెళ్ళేటప్పుడు ఎక్కడా ఏమీ జరుగుతుందోనని భయం తో ప్రయాణించాల్సి వ స్తుందని ప్రజలు అంటున్నారు.ఈ రోడ్డు ప్రతి రోజూ ప్రజాప్రతినిధులు అధికారులు ప్రయాణం చేస్తున్న వా రికి ఈ రోడ్డు పరిస్థితి ప్రజలు, వాహనదారుల పరిస్థితి తెలిసి కూడా పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేశారు.ఇకనైనా స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ రోడ్డు పై దృష్టి సా రించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇరువురు కుటుంబాలను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



గోకవరం జులై 27 ప్రజా పాలన: మండల కేంద్రమైన గోకవరంలో పలువురి కుటుంబాలను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ. నియోజవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల సత్తిబాబు బావ. కేదారశెట్టి వీరభద్రరావు ఇటీవల కాలం చేసినారు. కేదార శెట్టి కుటుంబ సభ్యులను నెహ్రూ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. అదేవిధంగా టీడీపీ సీనియర్ నాయకులు చింతల అనిల్ కుమార్ ప్రమాదవశాత్తు గట్టుపై జారీ చెరువులో పడి మరణించడం జరిగింది. చింతల వారి కుటుంబాన్ని నెహ్రూ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, జగ్గంపేట మండల కన్వీనర్ మారిశెట్టి భద్రం, మండల క్లస్టర్ 1 ఇన్చార్జి కన్నబాబు, అడపా భారత్ బాబు, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసి బాబు, గునిపె భరత్, పోసిన ప్రసాద్, మండిగ బాలాజీ, గుండా శివప్రసాద్,నలమహారాజు, రాయవరపు శ్రీను, గళ్ళ రాము. కొంగరపు రాజు, మేడిశెట్టి వీరబాబు,చోడిశెట్టి గోపీనాథ్, చీకట్ల రాజు,కారే రాజు,కొలుసు ప్రభాకర్,మింది నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## దీర్ఘకాలిక సమస్యకు ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను చొరవతో పరిష్కారం



జగ్గయ్యపేట జూలై 26 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లో 22వ వార్డు నాగమయ్య బజార్ ప్రాంతంలో కొ న్నే ళు గా దీర్ఘకాలికంగా ఉన్న పారిశుద్ధ్య సమస్యకు ఎట్ట కేలకు రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను చొరవతో పరిష్కారం లభించింది.స్థాని క జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ వెనక ప్రాంతం లో గత కొన్ని సంవత్సరాలుగా ఆ ప్రాంతానికి చెందిన సుమారు 600 గృహాల నుండి వచ్చే మురుగునీరు, వ్యర్థాలు ఒకే చోట నిలిచిపోయి చెరువు లాగా ఏర్ప డ్డాయి.దీనితో దోమలు విపరీతంగా వృద్ధి చెందడం తో పాటు భరించలేని దుర్వాసనతో ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారు.ప్రతి ఏటా వర్షా కాలం దోమలు విపరీతంగా చేరి అంటువ్యాధులు ప్రబలుతుండేయి ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించి న ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయ భానుకి స్థానికులు ఆ సమస్యనువివరించారు.దీనితో స్పందించిన ఆయన యుద్ధప్రాతిపదికన 1,50,000 వ్యయంతోఆప్రాంతాన్నిశుభ్రంచేయించారు.ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను గారి ఆదేశాల మేరకు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా ఒక వక్ఫ్ బోర్డు కార్యదర్శి షేక్ జుబేర్ ఆ పనులను పర్య వేక్షించారు.ప్రత్యేకంగా కాలువ ఏర్పాటు చేయించి సమీపంలో ఉన్న పెద్ద కాలువకు పోయే విధంగా చ ర్యలు తీసుకున్నారు.దీనీతో స్థానిక ప్రజలు హర్షం వ్య క్తం చేశారు ఉదయభానుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు.

## శ్రీ ప్రతిభ విద్యాలయ స్కూల్లో ఘనంగా కార్గిల్ అమరవీరులకు నివాళులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో శ్రీ ప్రతిభ విద్యాలయ స్కూల్లో ఘనంగా కార్గిల్ అమర వీరులకు విద్యా సంస్థల అధినేత దాసం శేషారావు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఉగ్రవాదులతో కలిసి కాశ్మీర్ లోని కార్గిల్ సెక్టార్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైన్యాన్ని ఇండియన్ ఆర్మీ తరిమి కొట్టిందని ఈ యుద్ధంలో అమరులైన జవాన్ల త్యాగాలను స్మరించుకోవాలని ఏటా జూలై 26న విజయ్ దివాస్ ను జరుపుకుంటున్నామని శ్రీ ప్రతిభ విద్యాలయం అధినేత దాసం శేషారావు తెలియజేశారు.భారతీయ సైనికులు ప్రాణానికి తెగించి ప్రాణాలు అర్పించిన భారత సైనికుల ఆత్మకు శాంతి చేకూరాలని మరియు జైహింద్ జై భారత్ అని విద్యార్థిని విద్యార్థులు నినాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఏవో నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు గోతులలో వరి నాట్లు వేస్తూ నిరసన




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :రోడ్డు వేస్తారా గోడ కట్టాలా అంటూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ నాయకత్వంలో ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు ఆధ్వర్యంలో రమణయ్యపేట ,గొంటువానిపాలెం మధ్య రోడ్డు గోతులలో వరి నాట్లు వేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామం నుండి గొంటువానిపాలెం జె.అన్నవరం వరకు రెండు జిల్లాలకు సంబంధించిన ఈ మెయిన్ రోడ్డు గోతులతో ప్రమాదాలు జరగడం వలన ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని ప్రజలు భయభ్రాంతులతో వెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.22 కోట్ల రూపాయలు ఈ రోడ్డుకి మంజూరైన కాలాయాపన చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.ఈ రోడ్డుపై ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే రోడ్డుకి అడ్డంగా 10 గ్రామాల ప్రజలతో అడ్డు గోడ కట్టే పరిస్థితి ఏర్పడుతుందని గణేష్ హెచ్చరించారు.

## కూడలి వద్ద రాకపోకలను నిలిపివేసిన సీఐ హనీష్



వీరులపాడు జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి: గత వా రం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో వైరా యేరు, కట్టలేరు ఉధృతిగా ప్రవహిస్తూ ఉండటంతో బ్రిడ్జి దా ములూరు వద్ద సప్టా పైనుంచి రాకపోకల బంద్ చేసి న సి.ఐ హనీష్ , ఎస్.ఐ సోమేశ్వరరావు మరియు పోలీసు అధికారులుసప్టా కి ఇవతల పక్కన బారికే డ్లు, కంచెలను ఏర్పాటు చేసి పహారాకాస్తూ, ప్రజలను అటుగా వెళ్ళొద్దని సూచిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ నేత్రవైద్యశాలను పునః ప్రారంభిస్తున్న సభ్యులు



నందిగామ జూలై 26 ప్రజాపాలన ప్రతినిధి నందిగా మలో లయన్స్ క్లబ్ వారు చాలామందికి గతంలో ఉ చిత గంటి ఆపరేషన్లు సభ్యుల సహకారంతో చేయిం చారు ఇటీవల కాలంలో ఆ సేవలు ఆర్థిక వనరులు దృష్ట్యా కొంతకాలం ఆపివేశారు మరల తిరిగి ప్రారం భించడం కోసం ఆంధ్ర బ్యాంక్ సందులో గల శ్రీ విఘ్నే శ్వర స్వామి వారి దేవాలయంలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు మరల తిరిగి ప్రారంభించడం కొరకు నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అ ధ్యక్షులుగా పులిపాటి శ్రీనివాసు. కార్యదర్శి ఎర్రంరెడ్డి గాంధీ. కోశాధికారి రామిరెడ్డి శ్రీధర్. నియమించడం జ రిగింది.ఈ హాస్పిటల్ నిమిత్తం ఆనాడు పెద్ద మొత్తం లో చందా ఇచ్చి చందోలు శివరామకృష్ణ నే త్రవైద్య శాలగా నిర్మించడం జరిగింది. మరలా తిరిగి ప్రారం భించడం కోసం ఆయనే మరొక ఐదు లక్షలు ఇవ్వ టా నికి ముందుకు వచ్చారు మరలా తిరిగి పునః ప్రారం భోత్సవానికి శ్రీకారం చుడుతున్నారు ఈ కార్యక్రమం లో లైన్స్ క్లబ్ చైర్మన్. చిన్న కొండలరావు. కార్యదర్శి.కే లక్ష్మీకాంత్ గోపు సుబ్ర హ్మణ్యం. కాపా రవీంద్రనాథ్. మందడపు సీతారామయ్య. అమ్మినేని జ్వాలా ప్రసా ద్. తొర్లికొండ సీతారామయ్య. నూకవరపు సాంబశివ రావు. మారం అమరయ్య. మారం వెంకట సత్యనా రాయణ. గోపు నాగలక్ష్మి నారాయణ. చల్ల గాంధీ. ప బ్బతి నరేంద్ర. తదితరులుపాల్గొన్నారు.

# కారంపూడి మండలంలో పూర్తిఅయిన జగనన్న సురక్ష కార్యక్రమం

**సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదములు తెలిపిన తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్**





కారంపూడి.. జులై26..ప్రజాపాలన ప్రతినిధి :సురక్ష కార్యక్రమం ద్వారా కారంపూడి మండలంలోని 12 పంచాయతీలలో 4,668మంది వివిధ సమస్యలకు సంబంధించి పరిష్కరించి దానికి సంబంధించిన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించడం జరిగిందని కారంపూడి తహసీల్దార్ జి. శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం పేదవర్గాల సమస్య పరిష్కారానికి చక్కని వేదికగా మారిందని ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో గ్రామసభ పెట్టి వారి సమస్యలు తెలుసుకొని వాటిని అక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చెప్పట్టడం జరిగిందని అయన అన్నారు. అధికారులందరితో కలిసి మండలంలో సురక్ష కార్యక్రమన్ని విజయవంతం చేయడం జరిగిందని అయన అన్నారు. జరిగిన సురక్ష గ్రామసభలలో ఎక్కువ శాతం కౌలు రైతు కార్డుల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని కారంపూడి మండలంలో కౌలు రైతు కార్డుల విషయంలో స్పందన తక్కువగా ఉందని కౌలు రైతు కార్డులు ఎన్నైనా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని భూయజమానులు యాభై శాతం ఉంటే కౌలు రైతులు కూడా అంతే ఉన్నారని ఇప్పటికే మండలంలో వెయ్యి కౌలు రైతు కార్డులు ఇవ్వటం జరిగిందని మరో వెయ్యి రెండు వేలు కార్డులు కూడా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని భూయజమానుల నుండి అనుమతి తీసుకొని దరఖాస్తు చేస్తే ఒకటి రెండు రోజుల్లో దరఖాస్తు దారులకు కార్డులు అందిస్తామని అయన తెలిపారు. అయితే భూయజమానుల నుండి స్పందన కరువైందని రైతులు కూడా కౌలురైతుల విషయంలో ఆలోచించాలని తమ దెగ్గర కౌలు చేస్తున్న కౌలురైతుల కుటుంబాలు కూడా సంక్షేమంగా ఉండాలని కోరుకోవాలని అయన అన్నారు. ఒకవేళ కౌలురైతులకు ఏదైనా నష్టం కలిగితే కార్డు ఉన్నవారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందుతుందని అయన తెలిపారు. పాస్ బుక్, ఆన్లైన్ సమస్యలు ఉంటే స్వయంగా తనను సంప్రదించవచ్చని అర్హత ఉన్న ప్రతిఒక్కరికి పాస్ బుక్ లు అడంగల్లు ఇవ్వటానికి రెవెన్యూ శాఖ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అయన అన్నారు. సురక్ష సభలలో తనకు తోడుగా నిలిచిన ఉద్యోగులకు, కార్యక్రమన్ని విజయవంతనికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు తహసీల్దార్ ధన్యవాదములు తెలిపారు. ఇది ఇలా ఉండగా కారంపూడి 2 సచివాలయం పరిధిలో జరిగిన సురక్ష కార్యక్రమంలో 216 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, సచివాలయ కన్వినర్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, కోఆప్షన్ సభ్యులు అంతరగడ్డ. ఏసోబు, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్డి సత్యప్రసాద్, కారంపూడి మండల స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ కొరకుల. సుబ్బారావు, హౌసింగ్ ఏ.ఈ జయరాజ్ బాబు, పి.హెచ్.సి వైద్యఅధికారి దుర్గరావు, వెలుగు సి.సి ఆశీర్వాదం, పంచాయతీ కార్యదర్శి కాసిన్య నాయక్, ఇంచార్జి ఆర్.ఐ కృష్ణప్రసాద్, అంగనవాడి సూపెర్వైజర్ అనంతలక్ష్మి, వైస్ ఎంపిపి గుండెబోయిన. అమృతలక్ష్మి, ఎంపీటీసీ అల్లయ్య, వైసీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, కంపా. నాగరాజు, సురే. సుబ్రహ్మణ్యం, పంచాయతీ వార్డు సభ్యులు కాలే. రాంబాబు, కిల్లా. కాశీ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్:www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం.
Dy.CE/GS/SC/22&23/2023/OT
తేది: 24-07-2023
PUB/0823

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 16-08-2023న 14.00 గం.వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

**1. ఇ-టెండరు నం.** 22 GS SC 23 OT, **పనిపేరు:** సికింద్రాబాద్ డివిజన్ - GSU-(SW-I): సికింద్రాబాద్ -వాడి సెక్షన్ - సికింద్రాబాద్ ఎండ్ వైపున సనత్‌నగర్ స్టేషన్ యార్డ్ అప్రోచ్ ల వద్ద రైల్వే కి.మీ. 175/39 నుండి 176/1 వద్ద 2x9.50x5.5m (కనీసం) సైజ్ గల RCC బాక్స్‌గా "రోడ్ అండర్ బ్రిడ్జ్"(నాలుగు లైన్లు) యొక్క ప్రతిపాదిత నిర్మాణం. (SW-II): సికింద్రాబాద్ -వాడి సెక్షన్ - జేమ్స్ స్ట్రీట్ మరియు సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య రాణిగంజ్ దగ్గర కి.మీ. 192/31-33 వద్ద స్పాన్ 1x11.99m (sk) యొక్క ప్రస్తుతం ఉన్న RUB నం.244 స్థానంలో MG రోడ్ వైపు కాస్ట్ -ఇన్ -సిట్యూ (7.605 (sk)) పొడవు స్కూ 15 మరియు బాక్స్ పుషింగ్ (33.495m (sk) పొడవు గల 1x11.00mx 5.50m(కనీసం VC) క్లియర్ HT RCC బాక్స్ 2నం.లుగా RUB నం.244 యొక్క ప్రతిపాదిత పునర్నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ. 45,03,02,674/-, **బయానా:** రూ. 24,01,500/-, **నెలలలో పూర్తి చేయు కాలం:** 18 నెలలు, **నెలలలో నిర్వహణ కాలం:** 36 నెలలు.

**2. ఇ-టెండరు నం.** 23 GS SC 23 OT, **పనిపేరు:** SC డివిజన్ /గతి శక్తి యూనిట్: BPQ-KZJ సెక్షన్ -PDPL: పెద్దపల్లి-కరీంనగర్ లైన్‌కు కాజీపేట-బల్లార్షా మెయిన్ లైన్‌ను కలుపుట కొరకు పెద్దపల్లి వద్ద కొత్త బైపాస్ లైన్ కొరకు BG ట్రాక్ వేయుట మరియు కలుపుట ప్రతిపాదన, పాయింట్స్ & క్రాసింగ్స్ , SEJs & GJs యొక్క అసెంబ్లింగ్ మరియు ఇన్సర్షన్ మొ॥వి, రాతి కంకర సరఫరా, లీడింగ్ మరియు డంపింగ్ , ప్రస్తుతం ఉన్న ట్రాక్ మరియు పాయింట్స్ & క్రాసింగ్స్ యొక్క డిస్మ్యాంట్లింగ్ మరియు స్లూయింగ్ , ఫార్మేషన్‌లో మట్టి పని, బ్లాంకెటింగ్, వంతెనలు (2 నం.లు) నిర్మాణం, కనీస ప్రయాణికుల వసతులతో కొత్త స్టేషన్ బిల్డింగ్ నిర్మాణం మరియు ఇతర సకల విధ పనులు చేపట్టుట. **సుమారు టెండరు విలువ:** రూ.10,62,42,738/-, **బయానా:** రూ. 6,81,200/-, **నెలలలో పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నెలలలో నిర్వహణ కాలం:** 36 నెలలు.

1. టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదార్లందరూ ఆన్ లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే బయానా చెల్లించవలెను.
3. ఎటువంటి కారణం తెలియజేయకుండా టెండరును రద్దు చేయు హక్కు రైల్వే కలిగి ఉంది.
4. కాగోరు టెండరుదార్లందరూ GSTIN గుర్తింపు నం.లను పొంది, తమ ఆఫర్ తోపాటు దాఖలు చేయవలసిందిగా సూచించబడుతున్నారు.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతిశక్తి/ సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండరు నోటీస్ నం. B/E. EGS/05/2023-24, తేది: 24-07-2023
PUB/0827

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు దిగువ తెలిపిన తేదీన, **15.00** గం.వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

**1. టెండరు నం.** B/E.29/I/EGS/16/23-24, తేది: 21-07-2023 **పని పేరు:** విజయవాడ డివిజన్ - BZA-VSKP సెక్షన్ లోని ADEN/EE సబ్ డివిజన్‌లో గన్నవరం (GWM) మరియు చేబ్రోలు (CEL) యార్డ్ వద్ద PQRS డిపో పటిష్టపరుచుట కొరకు సాధారణ విద్యుత్ సదుపాయాల ఏర్పాటు. **పూర్తిచేయు కాలం:** 06 నెలలు, **టెండరు విలువ:** రూ. 2876356-60/-, **బయానా / బిడ్ సెక్యూరిటీ:** రూ.57500/-, **టెండరు దాక్యుమెంట్ ధర:** లేదు, **ముగింపు తేది:** 14-08-2023.

**2. టెండరు నం.** B/E.29/I/EGS /17/23-24,తేది: 24-07-2023 **పని పేరు:** విజయవాడ డివిజన్‌లో విద్యుత్ అసెట్లు అనగా BLDC ఫ్యాన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఏసిలు మరియు ఎర్త్ పిట్స్ యొక్క పునస్థాపన. **పూర్తిచేయు కాలం:** 06 నెలలు, **టెండరు విలువ:** రూ. 18380231/-, **బయానా / బిడ్ సెక్యూరిటీ:** రూ. 241900/-, **టెండరు దాక్యుమెంట్ ధర:** లేదు, **ముగింపు తేది:** 16-08-2023.

**3. టెండరు నం.** B/E.29/I/EGS /18/23-24, **పని పేరు:** విజయవాడ డివిజన్ - అమృత్ భారత్ స్టేషన్ కొరకు BZA డివిజన్‌లోని వివిధ స్టేషన్లు/లొకేషన్ల వద్ద 22 లిఫ్టల డిజైన్, సరఫరా, రవాణా, స్థాపన, పరీక్షించుట, పనిచేయించుట మరియు AMC. **పూర్తిచేయు కాలం:** 09 నెలలు, **టెండరు విలువ:** రూ. 56852400/-, **బయానా / బిడ్ సెక్యూరిటీ:** రూ. 434300/-, **టెండరు దాక్యుమెంట్ ధర:** లేదు, **ముగింపు తేది:** 16-08-2023.

1) కాగోరు టెండరుదారులను ఏదైనా టెండరుకు ఏవైనా మార్పులు/ సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించాలని కోరడమైనది.

డివిజినల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

ఇ-టెండరు నోటీసు నం. 410 /DRM/W/GNT, తేది: 24-07-2023
PUB/0828

దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు **16-08-2023న 15.30 గం.వరకు** ఇ-టెండర్లు కోరుతున్నారు.

**1. టెండరు ఐడి:**2586, **Sr.DEN/DEN:**W, **పని వివరణ: SW-I:** CTR(P)-38.635 కి.మీ.ల పొడవునా GNT-NDL సెక్షన్‌లో బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 35cmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకప్‌మెంట్‌తోపాటు కొత్త PSC6 స్లీపర్స్ 1660 నం.లు/కి.మీ.పై కొత్త 60 Kg/R260 రైల్స్ (LWR)తో PSC5 స్లీపర్స్ 1310/1540/1660 డెన్సిటీపై ప్రస్తుతం ఉన్న 52kg/72 & 90 UTS రైల్స్ యొక్క కంప్లీట్ ట్రాక్ రెన్యూవల్ (ప్రైమరీ). **SW- II:** TRR(P)-0.825 కి.మీ.ల పొడవునా GNT-NDL సెక్షన్‌లో కొత్త 60Kg/R260 రైల్స్ (LWR)తో PSC6 స్లీపర్స్ 1540/1660 డెన్సిటీపై ప్రస్తుతం ఉన్న 52kg/90 UTS రైల్స్ యొక్క త్రూ రైల్ రెన్యూవల్ (ప్రైమరీ). **SW-III:** CTR(P)-5.633 కి.మీ.ల పొడవునా GNT-NDL సెక్షన్‌లో బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 35cmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకప్‌మెంట్‌తోపాటు కొత్త PSC6 స్లీపర్స్ 1660 నం.లు/కి.మీ.పై కొత్త 60 Kg/R260 రైల్స్ (LWR)తో PSC5 స్లీపర్స్ 1310/1540/1660 డెన్సిటీపై ప్రస్తుతం ఉన్న 52kg/72 & 90 UTS రైల్స్ యొక్క కంప్లీట్ ట్రాక్ రెన్యూవల్ (ప్రైమరీ). **SW-IV:** CTR(P)-1.797 కి.మీ.ల పొడవునా PGDP-NDKD సెక్షన్‌లో బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 35cmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకప్‌మెంట్‌తోపాటు కొత్త PSC6 స్లీపర్స్ 1660 నం.లు/కి.మీ.పై కొత్త 60 Kg/R260 రైల్స్ (LWR)తో PSC5 స్లీపర్స్ 1310/1540/1660 డెన్సిటీపై ప్రస్తుతం ఉన్న 52kg/72 & 90 UTS రైల్స్ యొక్క కంప్లీట్ ట్రాక్ రెన్యూవల్ (ప్రైమరీ). **సుమారు విలువ:** రూ.43986687/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 369900/-.

**2. టెండరు ఐడి:**2587, **Sr.DEN/DEN:**Co, **పని వివరణ: SW-1:** గుంటూరు వద్ద డాగ్ కెన్నెల్ నిర్మాణం. **SW-2:** గుంటూరు వద్ద రైల్ మహల్ నవీకరణ. **SW-3:** గుంటూరు - 1 సంవత్సర కాలానికి వాటర్ రీసైక్లింగ్ ప్లాంట్ (400 KLD కెపాసిటీ) యొక్క నిర్వహణ. **సుమారు విలువ:** రూ.10908210/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 204600/-.

1. ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది 16-08-2023న 15.30 గం.వరకు. సవివర సమాచారం కొరకు వెబ్‌సైట్ **www.ireps.gov.in**కు లాగాన్ అవ్వండి.
2. ఏదైనా తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in** ద్వారా తెలియజేయబడుతుంది.

A1150 డివిజినల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంటూరు

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను దర్శించండి.


## జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి: పి.రాజాబాబు

మచిలీపట్నం కలెక్టరేట్ జూలై 26: ప్రజాపాలన :జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు-తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపి)ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఎక్కడ ఏ అవాంఛనీయ సంఘటన జరిగినా తక్షణమే స్పందించి తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు.మచిలీపట్నం, కంకిపాడు, పెడన తదితర ప్రాంతాల్లో కాలువలు పొంగి పొర్లుతున్నాయని వాన నీటిని ఎప్పటికప్పుడు యంత్రాలతో తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షించాలన్నారు. జల వనరుల శాఖ ఇంజనీర్లు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారని అది 1,20,000 క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందజేయాలన్నారు.అదనపు నీటిని విడుదల చేసే చేసే ముందుగా తెలియజేయాలని, నదులు వాగులు దాటే సమయంలో ఎక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అవసరమైతే పునరావస కేంద్రాలను ఏర్పాటుచేసి వారికి కావలసిన మంచినీరు భోజనము వైద్య సహాయము ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పాముకాటు విరుగుడు మందుతో సహా కావలసినన్ని మందులు సిద్ధంగా ఉంచుకొని ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ఎవ్వరికి సెలవులు ఇవ్వరాదని ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.జ్వరాల సర్వే చేసి ఎప్పటికప్పుడు అవసరమైన వారికి మందులు కూడా ఇవ్వాలన్నారు. మంచినీరు ఎక్కడ కూడా కలుషితం కాకుండా పైపులైన్లు సజావుగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో మంచినీటి జలాశయాలను క్లోరినేషన్ చేయాలన్నారుప్రజలకు మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది కలగరాదనిమంచినీటి జలాశయాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలని ఒకవేళ విద్యుత్ సరఫరా నిలిచిపోయే పక్షంలో జనరేటర్ లను ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలన్నారు.ఎక్కడైనా అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలన్నారు.గ్రామాల్లో పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే తక్షణమే పై అధికారులకు సమాచారం అందించి పరిష్కరించుకోవాలన్నారు.ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు వాలిపోయిన, పడిపోయిన వాటిని వెంటనే పునరుద్ధరించేందుకు వర్షపు నీరు ఉన్నచోట విద్యుత్ స్తంభాల వలన ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికి ఎలాంటి ప్రాణ హాని జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.వర్షాల వలన కాలువలు పొంగి వంట నష్టం జరుగుతోందని వరి నారుమళ్లు మునిగిపోతున్నాయనిఅలా జరగకుండా చర్యలు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఏ పంటలు ఎంత మేరకు మునిగాయో వాటి వివరాలు తెలపాలన్నారు.జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ మండల తాసిల్దార్ నుండి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకొని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతూ ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు.వర్షాలకు రహదారులు ఎక్కడైనా దెబ్బతిన్న వెంటనే పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు బుధవారం సెలవు దినంగా ప్రకటించినట్లు తెలిపారు. కలెక్టరేట్లో 08672 252572నంబర్తో కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఎవరైనా సరే అవసరం అయితే సంప్రదించవచ్చున్నారు.ఈ టెలికాన్ఫరెన్స్లో మచిలీపట్నం, ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు కిషోర్, విజయ్ కుమార్, పద్మావతి, జల వనరుల శాఖ ఎస్ .ఈ. టిఐహెచ్ ప్రసాద్, డిపిఓ నాగేశ్వర్ నాయక్,డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయ్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, విద్యుత్ శాఖ అధికారి భాస్కరరావు తదితర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసిల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పేర్ని నాని పర్యటన



మచిలీపట్నం టౌన్ జూలై 26: ప్రజాపాలన : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మచిలీపట్నంలో ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పేర్ని నాని పర్యటించారు. డ్రైవర్స్ కాలనీ,గుమస్తాల కాలనీ, సుందరయ్య నగర్ ప్రాంతాల్లోపర్యటించిన ఆయన ముంపు సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున డ్రైన్ల ద్వారా మురుగు నీరు సక్రమంగా పారేలా చూడాలన్నారు.



## ఈశాన్య రాష్ట్రాల్లో చేజారిన శాంతిభద్రతలు

**బిజెపి పాలిత రాష్ట్రాల్లో మానవ హక్కుల ఉల్లంఘన**



విజయవాడ : ప్రజాపాలన ప్రతినిధి: బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత గిరిజన వర్గాలపై దాడులు నానాటికి పెరిగిపోతున్నాయని ఏపీసీసీ హ్యూమన్ రైట్స్ విభాగ చైర్మన్ మన్నం రాజశేఖర్ ధ్వజమెత్తారు. శాంతిభద్రతలను నెలకొల్పాసిన కేంద్ర హోం మంత్రి వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను పడగొట్టి, విడగొట్టి బిజెపి ప్రభుత్వాలు ఏర్పాటు చేసే పనిలో ఉన్నారని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసపై ప్రధాని మౌనం హింసకు అనుకూలం అనేట్లుందని రాజశేఖర్ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ లో మణిపూర్ హింసాత్మక ఘటనలపై ప్రధాని ప్రకటన చేయాలని కాంగ్రెస్ పార్టీ విపక్షాలు కలిసి డిమాండ్ చేయగా ప్రధాని కేవలం 36 సెకండ్లు మాత్రమే మాట్లాడి మొసలి కన్నీరు కార్చిన వైనంను దేశమంతా చూసి నిర్వేరపోయిందన్నారు. మోడీ పోకడను దేశ ప్రజలు అసహ్యించుకొంటున్నారని, హింసను ఆపకపోవడం అంటే హింసను ప్రోత్సహించటమేనని బిజెపి పార్టీ ప్రధాన మంత్రి, హోం మంత్రికి అయన హితవు పలికారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మానవ హక్కులు ఉల్లంఘనకు సంబంధించి హై పవర్ హ్యూమన్ రైట్స్ విభాగానికి ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దాడి చేస్తున్నవారు బలమైన వర్గం, ఓట్లు శాతం ఉన్నవారైతే ఆ దాడిని ఖండించక మౌనం వహించడం ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తులకు తగదని గ్రహించాలని, బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ వుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డుపై జారిపడిన కొండరాళ్లు



ఇంద్రకీలాద్రి: విజయవాడలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో ఇంద్రకీలాద్రిపై కొండరాళ్లు బుధవారం జారి ఘాట్ రోడ్ మీద పడ్డాయి. దీంతో అప్రమత్తమైన దేవస్థానం అధికారులు ఆ మార్గంలో టోల్‌గేట్‌ను మూసివేశారు..భక్తులను మల్లికార్జున మహామండపం మెట్ల మార్గం వైపు మళ్లించారు. ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఘాట్ రోడ్డులో పడిపోయిన రాళ్లను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. ఎవరికీ గాయాలు కాకపోవటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు..

## ప్రభుత్వ బడుల్లో 'డిజిటల్ ' బోధన: ఐటీడీఏ, ఏ ఎం ఓ శాంత కుమారి



కావలి: కావలి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గౌరవరం, ఎం పి ఎల్ ఉన్నత పాఠశాల నాలుగో వార్డ్ కావలి లో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను ఐటీడీఏ, ఏఎంఓ శాంతకుమారి సందర్శించినారు. ఉపాధ్యాయుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన పాఠశాలలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం " గుటల్ " బోధన ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్మెంట్, టోఫెల్, స్మార్ట్ టీవీ, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానల్స్ ఏర్పాటు ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలు, నైపుణ్యాలు సులభతరంగా పెంపొందించవచ్చని పేర్కొన్నారు. పిల్లలు వర్క్ బుక్స్ రాసే విధంగా, ప్రాజెక్టులు చేసే విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. బోధన అభ్యసన కృత్యాలు, వర్కింగ్ మోడల్స్ సహాయంతో విద్యార్థులకు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ,పద్మ తులసి సీఆర్పీలు శ్రీనివాసులు, సంపత్ కృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో చోరీ నగదు నగలు అపహరణ



బుచ్చి టౌన్ జులై 26, . :బుచ్చిరెడ్డిపాలెం అంబేద్కర్ నగర్ ఏడో వీధిలో ఓ ఇంట్లో చోరీ జరిగింది ఇంటి యజమానురాలు ఈనెల 16వ తేదీ తన కూతురి ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లోకి చొరబడ్డ దొంగలు తాళాలు పగలగొట్టి 20 సబర్ల బంగారు ఆభరణాలు. ఒక కేజీ వెండి. 5 వేల రూపాయలు నగదును దోచుకు వెళ్లారు. ఇంటి యజమానురాలు అందే రాజేశ్వరి ఇంటికి వచ్చేసరికి వస్తువులు చెల్లాచెదరుగపడి ఉండటంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న బుచ్చి ఎస్సై వీర ప్రతాప్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. పోలీసుల సమాచారంతో క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టింది.




## "బ్రో" చిత్రానికి టికెట్స్ బుకింగ్స్ ఓపెన్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫాంటసీ కామెడీ ఎంటర్టైనర్ బ్రో చిత్రం జులై 28, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ లు లేడీ లీడ్ రోల్స్ లో నటించిన ఈ చిత్రానికి ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్ర ఖని దర్శకత్వం వహించారు. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, ఈ చిత్రం కి సంబందించిన అడ్వాన్స్ బుకింగ్స్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓపెన్ అయ్యాయి. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం థియేటర్ల లో ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## పెళ్లి పీటలు ఎక్కిన సెన్సేషనల్ మూవీ హీరోయిన్



మలయాళ సూపర్ హిట్ మూవీ ఒరు అదార్ లవ్ తో హీరోయిన్ గా అందరికి పరిచయం అయిన ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్. ఆ సినిమాలో ప్రియా వారియర్ తో పాటు మరో హీరోయిన్ కూడా ఉంది. ఆమె మరెవ్వరో కాదు నూరీన్ షరీఫ్. మొదట ఈమెనే మెయిన్ హీరోయిన్ గా చూపించారట. కానీ వింక్ బ్యూటీ అనూహ్యంగా తెరపైకి రావడంతో ఆమె పాత్ర నిడివి పెంచారని అప్పుడు ప్రచారం జరిగింది. ఒరు అదార్ లవ్ సినిమాను తెలుగు లో లవర్స్ డే అనే టైటిల్ తో రిలీజ్ చేయడం జరిగింది. ఒరిజినల్ భాషలోనే కాకుండా అన్ని భాషల్లో కూడా ఈ సినిమా నిరాశపరిచింది. దాంతో హీరోయిన్ నూరీన్ షరీఫ్ గురించి పెద్దగా ప్రచారం జరగలేదు. అయినా కూడా కొన్ని సినిమాల్లో కనిపించిన ఈ అమ్మడు తాజాగా పెళ్లి పీటలు ఎక్కింది. క్యూట్ అందాలతో ఒరు అదార్ లవ్ లో ఆకట్టుకున్న ముద్దుగుమ్మ నూర్ షరీఫ్ ను చాలా మంది అభిమానించారు. అయితే అదృష్టం కలిసి రాకపోవడంతో మలయాళంతో పాటు ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడికి ఆశించిన స్థాయి లో ఆఫర్లు రాలేదు. దాంతో ఈమె మెల్లగా ఇండస్ట్రీకి దూరం అవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈమె తిరువనంతపురంలో పెళ్లి పీటలు ఎక్కింది. నూర్ షరీఫ్ పెళ్లి చేసుకున్న ఫహీమ్ జాఫర్ కూడా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తే. నటుడు మరియు స్క్రీన్ ప్లే రైటర్ అయిన ఫహీమ్ తో నూర్ షరీఫ్ చాలా కాలంగా ప్రేమలో ఉంది. ఇద్దరి కుటుంబ సభ్యులు కూడా ఒప్పుకోవడం తో పెళ్లి చేసుకున్న ఈ జంట ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి కాస్త వైరల్ అయ్యాయి. ఈ పెళ్లికి ఒరు ఆదార్ లవ్ చిత్ర యూనిట్ సభ్యులు మరియు నటీ నటులు పలువురు హాజరు అయ్యారు. అంతే కాకుండా తెలుగు తో పాటు పలు భాషల్లో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ శరణ్య మోహన్ కూడా ఈ పెళ్లి వేడుకలో సందడి చేశారు. నూర్ షరీఫ్ పెళ్లికి హాజరైన సెలబ్రెటీలు ఆ ఫోటోలు వీడియోలను షేర్ చేశారు.

## తెలుగులో కూడా క్యాచీగా "జైలర్" ఫస్ట్ సింగిల్.!

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ యాక్షన్ డ్రామా "జైలర్" కోసం అందరికీ తెలిసిందే. మరి మేకర్స్ పాన్ ఇండియా రిలీజ్ కి సిద్ధం చేస్తున్న ఈ సాలిడ్ చిత్రం నుంచి తమిళ్ వెర్షన్ లో వచ్చిన రెండు పాటలు సాలిడ్ హిట్ కాగా ఇక తెలుగు వెర్షన్ సాంగ్స్ కూడా మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. మరి ఈరోజు అయితే మేకర్స్ సినిమా చార్ట్ బస్టర్ కావాలయ్యా తెలుగు వెర్షన్ 'కావాలి' ని మన టాలీవుడ్ హల్క్ రానా దగ్గుబాటి చేతుల మీదగా లాంచ్ చేశారు. మరి తెలుగు వెర్షన్ లో కూడా ఒరిజినల్ లానే చాలా పర్ఫెక్ట్ గా ఉందని చెప్పాలి. మెయిన్ గా సింధూజ శ్రీనివాసన్ వోకల్స్ ఈ సాంగ్ చాలా క్యాచీ గా మత్తుగా ఉందని చెప్పవచ్చు. మొత్తానికి అయితే తెలుగులో కూడా ఈ సాంగ్ హిట్ అయినట్టే అని చెప్పాలి. అనిరుద్ మంచి జాగ్రత్తలు తీసుకొని తలవైర్ ఫస్ట్ సాంగ్ ని మంచి ఫుట్ ఫుట్ తో డెలివరీ చేసాడు.




## భోళా శంకర్ కోసం ఈ హీరోనా..




మెగాస్టార్ చిరంజీవి హీరోగా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ భోళా శంకర్. తమిళ్ హిట్ మూవీ వేదాళం రీమేక్ గా ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తున్నారు. కంటెంట్ ని మెగాస్టార్ ఇమేజ్ కి తగ్గట్లుగా మార్పులు చేసి అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని ప్రేక్షకులకి అందించేందుకు ప్రయత్నం జరుగుతోంది. ఇదిలా ఉంటే ఇప్పటికే భోళా శంకర్ నుంచి వచ్చిన సాంగ్స్, టీజర్ ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యాయి. బాస్ లో ఒకప్పటి గ్రేస్ మరల భోళా శంకర్ లో కనిపిస్తుందనే మాట మెగా అభిమానుల నుంచి వినిపిస్తోంది. ఈ చిత్రంలో తమన్నా మెగాస్టార్ కి జోడీగా నటిస్తోంది. కీర్తి సురేష్ చెల్లెలు పాత్రలో కనిపించబోతోంది. అక్కినేని హీరో సుశాంత్ కీర్తి సురేష్ కి జోడీగా నటిస్తున్నాడు. మెగాస్టార్ లోని కామెడీ టచ్ ని ఈ మూవీలో మెహర్ రమేష్ పూర్తిగా వాడుకుంటున్నాడు. ఆగష్టు 11న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏజెంట్ లాంటి డిజాస్టర్ తర్వాత అని నుంచి రాబోతున్న మూవీ ఇదే కావడం విశేషం. ఇక ఈ సినిమా ట్రైలర్ లాంచింగ్ కి డేట్ ఫిక్స్ చేశారు. జులై 27న 4:05 గంటలకి ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ఈ ట్రైలర్ రిలీజ్ జరగబోతుందని చిత్ర యూనిట్ అధికారికంగా కన్ఫర్మ్ చేసింది. తండ్రి సినిమాకి సంబందించిన ట్రైలర్ కొడుకు చేతుల మీదుగా రిలీజ్ చేయడం అంటే నిజంగా చెర్రీకి అది పెద్ద ఎచీవ్మెంట్ అని చెప్పాలి. కచ్చితంగా ఈ విషయాన్ని చరణ్ గర్వంగా చెప్పుకుంటారు. మెగా అభిమానులు కూడా ఈ సినిమా కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ ఎలా ఉండబోతోంది అనే ఆసక్తి అందరిలో నెలకొంది. రీమేక్ మూవీ అయిన కూడా మెగాస్టార్ బ్రాండ్ పడిన తర్వాత ఆ కథ షేప్ పూర్తిగా మారిపోతుంది. ఇప్పుడు భోళా శంకర్ కి కూడా అదే క్రేజ్ ఉంది. ఈ మూవీకి మహత్ స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. మణిశర్మ తరహాలోనే ఇప్పుడు అతని కొడుకు కూడా మెగాస్టార్ కి భోళా శంకర్ తో బెస్ట్ ఆల్బమ్ ఇచ్చారని చెప్పాలి. వాల్తేర్ వీరయ్య లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నుంచి ఆరు నెలల గ్యాప్ లోనే భోళా శంకర్ రావడం నిజంగా విశేషమని చెప్పాలి.

## యూఎస్ లో ఆస్కార్ విజేతను కలిసిన కమల్ హాసన్!

కోలీవుడ్ స్టార్ హీరో కమల్ హాసన్ ఇండియన్ 2లో కథానాయకుడిగా మరియు ప్రభాస్ కల్కి 2898 ADలో విలన్‌గా నటిస్తున్నారు. ఇటీవల, అతను తన రాబోయే సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్ కల్కి 2898 ADని ప్రచారం చేయడానికి శాన్ డియాగో కామిక్ కాన్ 2023కి హాజరయ్యాడు. USAలో ఉన్న సమయంలో, కమల్ హాసన్ భారతీయుడు, అవ్వై షణ్ముగి (తెలుగులో భామనే సత్యభామనే) మరియు దశావతారం చిత్రాలలో తన లుక్స్‌పై పనిచేసిన ఒక ముఖ్యమైన వ్యక్తిని కలిశారు. ఆ వ్యక్తి మరెవరో కాదు, స్టార్ ట్రెక్ మరియు రాకీ ఫ్రాంచైజీలలో పనిచేసినందుకు ప్రసిద్ధి చెందిన ఆస్కార్ విజేత అమెరికన్ మేకప్ ఆర్టిస్ట్ మైఖేల్ వెస్ట్‌మోర్. 40 ఏళ్లుగా పరిచయమున్న ఇద్దరు పాత మిత్రులు కలిసి తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వారి సమావేశం కి సంబందించిన చిత్రాలు ఆన్‌లైన్‌లో షేర్ చేయడం జరిగింది. అవి కొద్ది సేపటికే వైరల్‌గా మారాయి. కమల్ హాసన్ డ్రీమ్ ప్రాజెక్ట్ మరుదనాయగం కోసం వెస్ట్‌మోర్ కూడా టీమ్ లో భాగం కావడం గమనించదగ్గ విషయం. ఇది చాలా కాలం క్రితం ఆగిపోయింది.



## విమానంలో ఆకతాయి చెంప పగులకొట్టిన నటి



తెలుగు ప్రేక్షకులకు నటి శ్రీసుధ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. చాలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. అంతే కాకుండా ఆ మధ్య ఒక వివాదం కారణంగా వార్తల్లో నిలిచింది. తనకు ఆఫర్ ఇస్తానంటూ మోసం చేశాడని ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ వ్యక్తిపై ఆరోపణలు చేయడంతో వార్తల్లో నిలిచింది. ఆ విషయం పక్కన పెడితే తాజాగా శ్రీసుధ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి తనను విమానంలో ఇబ్బంది పెడుతున్న వ్యక్తి గూబ పై ఒక్కటి కొట్టడం ద్వారా ఈమె గురించి చర్చ మొదలైంది. విమానంలో ఎదురైన చేదు అనుభవంను గురించి శ్రీసుధ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుని తన ఆవేదనను తెలియజేసింది. విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో వెనుక ఉన్న వ్యక్తి పదే పదే ముందు ఉన్న నా కాలును తన్నుతూ ఉన్నాడు. పలు సార్లు చెప్పినా.. అక్కడ ఉన్న సిబ్బందికి చెప్పినా కూడా అతడి పద్దతి మారలేదు. దాంతో అతడిని కొట్టాను అంటూ శ్రీ సుధ స్వయంగా చెప్పుకొచ్చింది. అతడు ఎవరు.. ఏ విమానంలో ఎప్పుడు జరిగింది అనే విషయం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో తనకు జరిగినట్లుగా చాలా మందికి ఇలాంటి అనుభవాలు జరుగుతున్నట్లుగా ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అలాంటి ఆకతాయిలకు ఇలాగే బుద్ది చెప్పాలి అంటూ కొందరు ఆమెను సమర్థిస్తే చిన్న విషయానికి పబ్లిసిటీ కోసం పెద్దదిగా చేస్తున్నారా అంటూ ట్రోల్స్ చేస్తున్నారు. మొత్తానికి శ్రీ సుధ మరోసారి వార్తల్లో నిలిచింది.

జై భీమ్
మీరెంతో మీకంత - మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com.
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.